TGTEL/26/A4985

# ఆదాబ్ సైబరాబాద్

ADAAB CYBERABAD

ఎడిటర్ : బిఎస్ శివ కుమార్ సంపుటి : 1 సంచిక : 54 ఆదివారం, సెప్టెంబర్ 06, 2026 , పేజీలు - 4 వెల: 5/-

EDITOR : BILLALPURSARA SHIVA KUMAR VOLUME : 1 ISSUE: 54 06-09-2026 (SUNDAY) PAGES: 4 RS : 5/-

### కేసీఆర్‌లానే రేవంత్ కూడా

## భూములమ్మే ప్రయత్నం



**హైదరాబాద్, సెప్టెంబర్ 5:** కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. గతంలో ధరణి పేరుతో బీఆర్ఎస్ మోసం చేసిందని.. ఇప్పుడు భూభారతి పేరుతో కాంగ్రెస్ అవినీతికి తెరలేపిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. భూములు దోచుకోవడానికే 22 ఏ తీసుకొచ్చారని అన్నారు. పట్టాలు, పర్మిషన్లు ఉన్న భూములను 22ఏలో చేర్చారని మండిపడ్డారు. కేసీఆర్‌లానే రేవంత్ కూడా భూములమ్మే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం భూములు అమ్మడమే అంటూ వ్యాఖ్యానించారు. భూములు అమ్మకపోతే ప్రభుత్వం నడవలేని పరిస్థితి ఉందని కేంద్ర మంత్రి దుయ్యబట్టారు. వక్ఫ్ భూములపై తప్ప అన్ని భూములపై సీఎం రేవంత్ కన్నేశారని విమర్శించారు. ఏ రాష్ట్రంలో ఎన్నికలు జరిగినా తెలంగాణలో భూములు అమ్మాలని.. ఢిల్లీలోని కాంగ్రెస్‌కు ఇవ్వాలంటూ వ్యాఖ్యానించారు. తెలంగాణను రియల్ ఎస్టేట్ సంస్థగా మార్చారంటూ కిషన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.

# నాదీ గవర్నమెంట్ స్కూలే

## - పిల్లల భవిష్యత్తుకు పునాది వేసేది ఉపాధ్యాయులే

- పిల్లల భవిష్యత్తు తరగతి గదిలోని ఉపాధ్యాయులు చేతిలోనే ఉంటుంది
- సాంకేతిక విద్యకు సంబంధించి ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తుంది



**హైదరాబాద్ :** తల్లిదండ్రులతో పాటు సమానంగా పిల్లల భవిష్యత్తుకు పునాది వేసేది ఉపాధ్యాయులేనని ముఖ్యమంత్రి రేవంత్? రెడ్డి పేర్కొన్నారు. పిల్లల భవిష్యత్తు తరగతి గదిలోని ఉపాధ్యాయుల చేతిలోనే ఉంటుందన్నారు. విద్యాశాఖ జాతీయ సగటులో 17వ స్థానానికి చేరుకుందన్న సీఎం, 51 వేల మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చేరారని గుర్తు చేశారు. తెలంగాణలో 88 వేల మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చేరారని, ఉపాధ్యాయులపై నమ్మకంతోనే విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చేరుతున్నారని తెలిపారు. సాంకేతిక విద్యకు సంబంధించి ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తుందన్నారు. ఈ మేరకు జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా కొడంగల్ ప్రభుత్వ జూనియర్? కళాశాలలో నిర్వహించిన ఉపాధ్యాయ వేడుకల్లో మాట్లాడారు. ఉన్నత స్థానాల్లో ఉన్నవారు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకున్న వారే. విద్యాశాఖలో అనేక మార్పులు తీసుకువస్తున్నాం. నేను ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకున్నాను. ఇటీవల ఇందిరాపార్క్ వద్ద ఉపాధ్యాయులు ధర్నా చేస్తే బాధ కలిగింది. చాలా కాలం నుంచి పెండింగ్‌లో ఉన్న పదోన్నతులను నేను పూర్తి చేశాను. టీచర్ల బదిలీల విషయంలో కూడా చాలా జాగ్రత్తగా ఉన్నాను. 315 జీవో ద్వారా చాలా సమస్యలు పరిష్కరించాం. విద్యాశాఖ కమిషన్ ద్వారా చాలా సమస్యలు పరిష్కరిస్తున్నాం. - సీఎం రేవంత్? రెడ్డిఅంతకుముందు కొడంగల్ నివాసంలో కార్యకర్తలు, స్థానిక నాయకులతో సీఎం రేవంత్‌రెడ్డి సమావేశమయ్యారు. కేంద్ర ప్రభుత్వం సర్ పేరుతో ఓట్లను తొలగించే కుట్ర చేస్తోందని రేవంత్ రెడ్డి ఆరోపించారు. బీజేపీయేతర ప్రభుత్వాలు ఉన్న రాష్ట్రాలను లక్ష్యంగా చేసుకున్నారని అన్నారు. తెలంగాణలో ఓట్లను తొలగించి దొంగ దెబ్బ తీయాలనుకుంటే కాంగ్రెస్ కార్యకర్తలు ఊరుకోరని హెచ్చరించారు. కాంగ్రెస్ అనుకూల ఓట్లను తొలగించాలని చూస్తున్నారన్న ముఖ్యమంత్రి, ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ ఓట్లను బీజేపీ టార్గెట్ చేసిందన్నారు. గతంలో ఎన్నికల్లో ఓడించేందుకు ఈడీ, సీబీఐ ఉపయోగించేవారన్నారు. కాంగ్రెస్‌ను ఓడించే కుట్రకు బీఆర్ఎస్ కూడా బీజేపీకి మద్దతు ఇస్తోందన్న రేవంత్ రెడ్డి, అందరూ అప్రమత్తంగా ఉండి వారి కుట్రలను తిప్పికొట్టాలని స్పష్టం చేశారు.

### అది విద్యా వ్యవస్థా లేక కార్పొరేట్

## దోపిడీ వ్యవస్థా?



**హైదరాబాద్:** ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో విచ్చలవిడిగా సాగుతున్న ఫీజుల దోపిడీపై కల్వకుంట్ల కవిత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యంగా తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. విద్యా సంవత్సరం ప్రారంభమై మూడు నెలలు గడుస్తున్నా ప్రైవేట్ స్కూళ్ల ఫీజుల కట్టడికి ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. స్కూల్ ఫీ రెగ్యులేటరీ కమిషన్‌ను తీసుకొస్తామని గతంలో ఇచ్చిన హామీ ఏమైందని, దానికి సంబంధించిన డ్రాఫ్ట్ బిల్లు రెండేళ్లుగా కేబినెట్ దాటి బయటకు ఎందుకు రావడం లేదని ప్రశ్నించారు. స్వయంగా విద్యాశాఖను తన వద్దే ఉంచుకున్న సీఎం రేవంత్ రెడ్డి... పేద, మధ్యతరగతి తల్లిదండ్రుల జేబులు గుల్లవుతున్నా ఎందుకు మౌనం వహిస్తున్నారని నిలదీశారు. ప్రభుత్వ భూముల్లో నడిచే హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ సైతం ఇష్టారాజ్యంగా ఫీజులు పెంచినా సర్కార్ మౌనంగా ఉండటం కార్పొరేట్ విద్యా వ్యాపారులకు బాసటగా నిలవడమేనని కవిత ఆరోపించారు. 1994 నాటి జీవో ప్రకారం వార్షిక ఫీజుల పెంపు 5 శాతానికి మించకూడదన్న స్పష్టమైన నిబంధన ఉన్నా దానిని పక్కనబెట్టి, విద్యా వ్యవస్థను దెబ్బతీస్తున్నారని మండిపడ్డారు. రాబోయే శాసనసభ సమావేశాల్లోనే తక్షణమే పాఠశాల ఫీజుల నియంత్రణ బిల్లును ప్రవేశపెట్టి ఆమోదింపజేయాలని, లేనిపక్షంలో బాధితులతో కలిసి రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

### సోమవారం నుంచి

## అసెంబ్లీ సమావేశాలు



**హైదరాబాద్:** సోమవారం నుంచి తెలంగాణ అసెంబ్లీ, శాసనమండలి వర్షాకాల సమావేశాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో సభ లోపల, బయట ప్రశాంత వాతావరణం ఉండేలా చర్యలు తీసుకోవాలని శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ ఆదేశించారు. సభ్యులు కోరిన సమాచారాన్ని సాధ్యమైనంత త్వరగా అందించాలని అధికారులకు సూచించారు. సమావేశాల నిర్వహణ, వసతులు, భద్రతా ఏర్పాట్లపై స్పీకర్ గడ్డం ప్రసాద్? కుమార్, మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ఆధ్వర్యంలో సన్నాహక సమావేశం జరిగింది. ఈ సమావేశానికి శాసన వ్యవహారాల మంత్రి శ్రీధర్ బాబు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ఆర్థిక శాఖ అధికారులు, డీజీపీ, పోలీసు ఉన్నతాధికారులు హాజరయ్యారు. గత సమావేశాల కంటే వేగంగా, సమన్వయంతో పనిచేయాలని అధికారులకు ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి సూచించారు. ఈసారి అసెంబ్లీ సమావేశాలు హాట్ హాట్‌గా జరిగే అవకాశం ఉందని గుత్తా అన్నారు. సభకు సంబంధించిన అన్ని శాఖల అధికారులు సమావేశాల సమయంలో అందుబాటులో ఉండాలని శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ఆదేశించారు. సభ్యులకు అందించే మెటీరియల్‌ను తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ భాషల్లో ముందుగానే అందించాలని సూచించారు. సభ లోపల, బయట ప్రశాంత వాతావరణం ఉండేలా చర్యలు తీసుకోవాలని స్పీకర్, ఛైర్మన్? ఆదేశాలు జారీ చేశారు. ధర్నాలు, రాస్తారోకోలు జరగకుండా పోలీసు శాఖ అప్రమత్తంగా ఉండాలన్నారు. ఇంటెలిజెన్స్ సమాచారం వేగంగా అసెంబ్లీ అధికారులకు చేరేలా సమన్వయం చేయాలని ఆదేశించారు. సమావేశాల నోడల్ అధికారులను నియమించాలన్నారు.

### కేఆర్ఎంబీ ఆదేశాలు

## తెలంగాణకు గొడ్డలిపెట్టు

- ఏపీ నీటి దోపిడీకి రేవంత్ సర్కార్ సహకారం:
- శ్రీశైలం ప్రాజెక్టు నుంచి విద్యుత్ ఉత్పత్తిని నిలిపివేయాలని కేఆర్ఎంబీ ఆదేశాలు
- తెలంగాణ ప్రయోజనాలకు గొడ్డలిపెట్టు అన్న కేటీఆర్



**హైదరాబాద్ :** కృష్ణా నదీ యాజమాన్య బోర్డు (కేఆర్ఎంబీ) శ్రీశైలం ప్రాజెక్టు నుంచి విద్యుత్ ఉత్పత్తిని తక్షణమే నిలిపివేయాలని జారీ చేసిన ఆదేశాలు తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలకు కోలుకో లేని గొడ్డలిపెట్టు అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కేఆర్ఎంబీ నిర్ణయం కాంగ్రెస్ ప్రభుత్వ చేతగానితనానికి, నిర్లక్ష్యానికి స్పష్టమైన నిదర్శనమని మండిపడ్డారు. ఎల్‌నినో పేరు చెప్పి కేఆర్ఎంబీ తెలంగాణ హక్కులను కాలరాస్తుంటే రేవంత్ రెడ్డి ప్రభుత్వం నోరుమెదపకపోవడం దారుణమన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏ నిబంధనల ప్రకారం, ఏ హక్కుతో వెలిగొండ ప్రాజెక్టుకు చట్టవిరుద్ధంగా నీటిని తరలిస్తోందో చెప్పాలని నిలదీసిన కేటీఆర్, ఏపీ నీటి దోపిడీ బోర్డు కళ్లకు కనిపించడం లేదా? అని ప్రశ్నించారు. అక్కడ ఏపీ ప్రభుత్వం తన రాష్ట్ర ప్రయోజనాల కోసం దర్జాగా వెలిగొండకు నీటిని తరలిస్తుంటే, ఇక్కడ తెలంగాణలోని రేవంత్ సర్కార్ మాత్రం పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పంపులను మూసివేసి ఏపీకి సహకరిస్తోందని కేటీఆర్ ఆరోపించారు. రేవంత్ రెడ్డి తన అసమర్థ పాలనతో శ్రీశైలం, నాగార్జున సాగర్ రిజర్వాయర్లను ఏపీకి దారాదత్తం చేశారని ధ్వజమెత్తారు. విద్యుత్ ఉత్పత్తిని నిలిపివేస్తే నాగార్జున సాగర్ ఎడమ కాలువ, కల్వకుర్తి, జూరాల, నెట్టెంపాడు, భీమా ఎత్తిపోతల పథకాల కింద రైతుల పొలాలు ఎండిపోవడమే కాకుండా, బోర్ల కింద వ్యవసాయం చేసే రైతులకు కరెంట్ అందక తీవ్ర నష్టం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.

### హైదరాబాద్‌లో దేశంలోనే అతిపెద్ద ఏఐ డేటా సెంటర్

## టీసీఎస్ రూ.70వేల కోట్ల పెట్టుబడి



**హైదరాబాద్:** హైదరాబాద్‌లో దేశంలోనే అతిపెద్ద ఏఐ డేటా సెంటర్‌ను ఏర్పాటు చేయనున్నట్లు టీసీఎస్ అనుబంధ సంస్థ హైపర్ వాల్ట్ ప్రకటించింది. అందుకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వంతో అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. సచివాలయంలో టీసీఎస్ హైపర్ వాల్ట్ ప్రతినిధుల బృందం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో శనివారం సమావేశమైంది. ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుతోపాటు మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ ఈ సమావేశంలో పాల్గొన్నారు. టీసీఎస్ సీఈఓ కె.కృతివాసన్, సీవోవో ఆర్తి సుబ్రమణియన్, హైపర్ వాల్ట్ ప్రెసిడెంట్ వి.రాజన్న, హైపర్ వాల్ట్ సీఈఓ, ఎండీ దీపేష్ నందా సమావేశంలో పాల్గొన్నారు. అమెరికా నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఓపెన్ ఏఐ చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్ ఉదయ్ రుద్రరాజు సమావేశంలో పాల్గొన్నారు. హైదరాబాద్‌లో 250 ఎకరాలకు పైగా విస్తీర్ణంలో 1 గిగావాట్ (1,000 మెగావాట్లు) సామర్థ్యంతో ఈ అత్యాధునిక ఏఐ డేటా సెంటర్ క్యాంపస్‌ను అభివృద్ధి చేయనున్నారు. హైపర్? వాల్ట్?తోపాటు భాగస్వామ్య సంస్థలు ఈ ప్రాజెక్టు నిర్మాణం, నిర్వహణకు దాదాపు రూ.70 వేల కోట్లు పెట్టుబడి పెట్టనున్నారు. ఈ ప్రాజెక్టుతో ప్రత్యక్షంగా, పరోక్షంగా సుమారు 7 వేల ఉద్యోగాలు అందుబాటులోకి రానున్నాయి. ప్రపంచంలోని అగ్రశ్రేణి ఏఐ కంపెనీలు, హైపర్‌స్కేలర్లు, గ్లోబల్ ఎంటర్‌ప్రైజెస్‌కు అవసరమైన భారీ కంప్యూటింగ్ మౌలిక వసతులను ఈ క్యాంపస్ అందించనుంది. వంటి అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఈ కేంద్రాన్ని తీర్చిదిద్దనున్నారు. దేశంలోని అత్యంత అధునాతన, అతిపెద్ద ఏఐ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ క్యాంపస్‌లలో ఇది ఒకటిగా నిలవనుంది.

### చేయూత సామాజిక భద్రతా పెన్షన్లకు కొత్త మార్గదర్శకాలు

**హైదరాబాద్, సెప్టెంబర్ 5 :** చేయూత సామాజిక భద్రతా పెన్షన్లకు కొత్త మార్గదర్శకాలను తెలంగాణ సర్కార్ విడుదల చేసింది. కొత్త పెన్షన్ల మంజూరుకు ఫీల్డ్ వెరిఫికేషన్ తప్పనిసరి అని స్పష్టం చేసింది. దశలవారీగా కొత్త పెన్షన్ల మంజూరుకు ప్రభుత్వం ఈ చర్యలు చేపట్టింది. ఈ క్రమంలో అర్హుల ఎంపికకు క్షేత్రస్థాయిలోదరఖాస్తులనుపరిశీలించనుంది. వెరిఫికేషన్ అధికారులుగా జిల్లా కలెక్టర్లను నియమించింది. గ్రామీణ ప్రాంతాల్లో మండల స్థాయి అధికారులకు బాధ్యతలు అప్పగించింది. మున్సిపల్ ప్రాంతాల్లోనూ ప్రత్యేక అధికారులతో వెరిఫికేషన్‌ను తెలంగాణ సర్కార్ చేయనుంది. గ్రేటర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో సర్కిల్ స్థాయి అధికారులకు బాధ్యతలు అప్పగించింది. చేయూత వెరిఫికేషన్ కోసం ప్రత్యేక మొబైల్ యాప్‌ను రూపొందించింది. ఈ మొబైల్ యాప్‌లోనే వెరిఫికేషన్ వివరాలు, అధికారుల రిమార్క్స్ నమోదు చేయనుంది. దరఖాస్తుదారుల నివాస ప్రాంతాల వారీగా డేటాను అధికారులకు అందజేయనుంది.

### ఉపాధ్యాయులకు చంద్రబాబు శుభాకాంక్షలు.

## సర్వేపల్లి జీవితం ఆదర్శనీయం



**అమరావతి:** ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రంలోని ఉపాధ్యాయులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. భారత మాజీ రాష్ట్రపతి, మహోన్నత విద్యావేత్త డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని, ఆయన స్మృత్యర్థం సోషల్ మీడియా వేదికగా ముఖ్యమంత్రి ఒక ప్రత్యేక సందేశాన్ని విడుదల చేశారు. భావి భారత పౌరులను తీర్చిదిద్దుతూ, విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేస్తున్న ప్రతి ఉపాధ్యాయుడికి ఆయన ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు. సమాజ నిర్మాణం లోనూ, విద్యారంగంలోనూ గురువుల పాత్ర ఎంతో అమూల్యమైనదని ఆయన కొనియాడారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జీవిత విశేషాలను ముఖ్యమంత్రి ఈ సందర్భంగా స్మరించుకున్నారు. అత్యంత సామాన్య నేపథ్యం నుంచి వచ్చిన ఆయన, తన ఆదర్శవంతమైన జీవనశైలితో దేశ అత్యున్నత పదవి అయిన రాష్ట్రపతి బాధ్యతలను చేపట్టారని పేర్కొన్నారు. సర్వేపల్లి ప్రయాణం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకం.

TGTEL/26/A4985
ఆదాబ్ సైబరాబాద్
ADAAB CYBERABAD


# కాంగ్రెస్ దగా పాలనపై బీఆర్ఎస్ సమరశంఖం

**– అంబేద్కర్‌నగర్‌లో రోడ్డుపైనే వంటా వార్పు.. మహిళలతో కలిసి భోజనం చేసిన చామకూర మహేందర్‌రెడ్డి**



**ఆదాబ్ సైబరాబాద్, జవహర్‌నగర్:** ఎన్నికల హామీలను తుంగలో తొక్కి ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తోందని ఆరోపిస్తూ అంబేద్కర్‌నగర్‌లో బీఆర్ఎస్ నేతలు భగ్గుమన్నారు. నోబుల్ స్కూల్ వద్ద నిర్వహించిన వంటా వార్పులో మహిళలు, వృద్ధులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన తెలిపారు. ఈ సందర్భంగా చామకూర మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. మహిళలకు రూ. 2,500, కల్యాణలక్ష్మి-- షాదీముబారక్ తులం బంగారం, విద్యార్థినులకు స్కూటీలు వంటి హామీలు ఏమయ్యాయని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీశారు. హామీలను అమలు చేసే వరకు ప్రజల పక్షాన బీఆర్ఎస్ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు జిట్టా శ్రీవాణి శ్రీనివాస్‌రెడ్డి, పల్లపు రవి, అల్లూరి సంగీత రాజశేఖర్, మునగాల సతీష్, తాండ్ర జెలందర్, బండకింద ప్రసాద్‌గౌడ్, సింగన బాలరాజ్, మూల సోమయ్యగౌడ్, అహ్మద్ పాషా, స్వామి, అశోక్, కేతమ, కో-ఆప్షన్ సభ్యురాలు శోభారెడ్డి, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# సమాజంలో భవిష్యత్తు తరాలను తీర్చిదిద్దే బాధ్యత గురువులదే

## బూరుగుపల్లి సర్పంచ్ పట్లోళ్ల వరప్రసాద్ రెడ్డి



**ఆదాబ్ సైబరాబాద్, మోమిన్ పేట :** సమాజంలో భవిష్యత్తు తరాలను తీర్చే దిద్దే బాధ్యత గురువులదేనని బూరుగుపల్లి సర్పంచ్ పట్లోళ్ల వరప్రసాద్ రెడ్డి అన్నారు. శనివారం నాడు ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అంతరం ఆయన ఉపాధ్యాయులను సన్మానించి మెమొంటాలను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నేటి సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర కీల కమని ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని, ఆయన అన్నారు. మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలలు మేకవనం పల్లి ప్రైవేటు విద్యాలయాల్లో ఉపాధ్యాయ దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు గౌరీ శంకర్ పంచాయతీ కార్యదర్శి స్వప్న, వీరేశం, మహేందర్ రమేష్, ఉపాధ్యాయులు
విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# 1000 రోజుల దగా పాలనపై బీఆర్ఎస్ సమరశంఖం!

**– మల్కాజ్‌గిరిలో కదం తొక్కిన గులాబీ దండు.. 600 బైక్‌లతో భారీ ర్యాలీ**

**– హామీలు అమలు చేయకుంటే ప్రజా పోరాటం ఉధృతం చేస్తాం: ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి**



**ఆదాబ్ సైబరాబాద్, అల్వాల్ :** కాంగ్రెస్ ప్రభుత్వ 1000 రోజుల పాలనపై బీఆర్ఎస్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడింది. కేటీఆర్ పిలుపు మేరకు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో మల్కాజ్‌గిరి నియోజకవర్గంలో భారీ నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థులు, యువతకు ఇచ్చిన హామీల అమలును డిమాండ్ చేస్తూ దాదాపు 600 బైక్‌లతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల విడుదల, ఉద్యోగ క్యాలెండర్ ప్రకటన, ఖాళీ ఉద్యోగాల భర్తీ, యువతకు ఉద్యోగాలు, యూత్ డిక్లరేషన్ అమలు వంటి హామీలను వెంటనే నెరవేర్చాలని బీఆర్ఎస్ నేతలు డిమాండ్ చేశారు.
కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలను విస్మరించి అన్ని వర్గాల ప్రజలను మోసం చేస్తోందని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆరోపించారు. 1000 రోజుల కాంగ్రెస్ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లి.. హామీల అమలు కోసం నిరంతరం పోరాడుతామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఏస్ నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు...

# అజ్ఞానాన్ని తొలగించి జ్ఞానదీపాలు వెలిగించేవారే ఉపాధ్యాయులు

**– మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్**







**అదాబ్ సైబరాబాద్ జవహర్‌నగర్:** ఉపాధ్యాయులే సమాజానికి నిజమైన మార్గదర్శకులని మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జవహర్‌నగర్‌లోని పాఠశాల ఉపాధ్యాయులను పుష్పగుచ్ఛాలతో, శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. పాఠశాల సమస్యలను వెంటనే పరిష్కరిస్తూ, విద్యార్థుల చదువుకు అండగా నిలుస్తున్న శ్రీనివాస్‌కు ప్రధానోపాధ్యాయుడు ఆజమ్ మొద్దీన్ ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రుల తరపున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చందర్ రావు, రాజు యాదవ్, సహదేవ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల భవిష్యత్తుకు ఉపాధ్యాయుల పాత్ర ముఖ్య కీలకం

**-సర్వేపల్లి రాధాకృష్ణన్ సేవలను ఆదర్శంగా తీసుకోవాలి**

**-గ్రామ పాఠశాలను జిల్లా స్థాయిలో మొదటి స్థానంలో ఉండేలా కృషి చేయాలి**

**-పాఠశాలకు కావలసిన సదుపాయాలు మేము అందిస్తాం**

**-అంతారం సర్పంచ్ జుట్టు రామస్వామి**







**ఆదాబ్ సైబరాబాద్, చేవెళ్ల :**నేటి బాలలే రేపటి పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత వారి భవిష్యత్తుకు ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలో సర్పంచ్ జుట్టు రామస్వామి పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం అంతారం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో శనివారం ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు గ్రామ సర్పంచ్ జుట్టు రామస్వామి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... విద్యార్థుల భవిష్యత్తును తీర్చి దిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ముఖ్య కీలకమని, సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులు అందిస్తున్న సేవలు అమూల్యమైనవని, డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ సేవలను స్మరించుకుంటూ ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. గ్రామ పాఠశాల జిల్లాస్థాయిలో మొదటి స్థానంలో ఉండేలా చూడాలని ఉపాధ్యాయులకు సూచించారు. పాఠశాలకు కావలసిన సదుపాయాలు ఏమైనా మా సొంత ఖర్చులతో చేయిస్తానని ఉపాధ్యాయులకు హామీ ఇచ్చారు. ఉపాధ్యాయులను శాలువలతో సన్మానించి పుష్ప గుచ్ఛాలు అందజేసి ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పాఠశాల విద్యార్థులు,ఉపాధ్యాయ బృందం సర్పంచ్ దంపతులకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో..ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామపంచాయతీ ప్రజా ప్రతినిధులు, గ్రామ పెద్దలు పాల్గొని విజయవంతం చేశారు.

# బాధ్యతగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

**-11 వ వార్డ్ కౌన్సిలర్ పైండ్ల మధుసూదన్‌రెడ్డి**



**ఆదాబ్ సైబరాబాద్, చేవెళ్ల :**పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటి సంరక్షించాలని 11వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ పైండ్ల మధుసూదన్‌రెడ్డి అన్నారు. శనివారం చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని ఇబ్రహీంపల్లి వార్డు కార్యాలయం వద్ద వారు మొక్కల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ప్రజలకు మొక్కలను పంపిణీ చేసి, వాటిని నాటి సంరక్షించాలని, మొక్కల పెంపకంతో పచ్చదనం పెంపొందించడంతో పాటు భావితరాలకు స్వచ్ఛమైన వాతావరణం లభిస్తుందని అన్నారు. పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో... కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఉపసర్పంచ్ ఎర్రవల్లి నరసింహులు, మహమ్మద్ ఖలీం ( ఉస్మాన్ ) సత్యనారాయణ గౌడ్, పి. జితేందర్ రెడ్డి, ఎర్రవల్లి వెంకటయ్య, రాములు, మహిళా మణులు తదితరులు పాల్గొన్నారు.

# చేవెళ్లలో ప్రభుత్వ హామీల అమలుకు ర్యాలీ, ధర్నా

**– కాంగ్రెస్ పార్టీ, సీఎం రేవంత్ రెడ్డి డౌన్ డౌన్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు**





**ఆదాబ్ సైబరాబాద్, చేవెళ్ల :**రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలో శనివారం బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పెద్దోళ్ల ప్రభాకర్, చేవెళ్ల నియోజకవర్గం మాజీ ఇంచార్జ్ దేశముల ఆంజనేయులు ఆధ్వర్యంలో వివిధ కళాశాలలకు చెందిన విద్యార్థులతో కలిసి వెంటనే విద్యార్థులు, యువత సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ పెద్ద ఎత్తున ర్యాలీ ధర్నా నిర్వహించారు. విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని నాయకులు డిమాండ్ చేశారు. జాబ్ క్యాలెండర్ ప్రకటించి ఉద్యోగ నియామకాలు చేపట్టాలని కోరారు. యూత్ డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. నిరుద్యోగ యువతకు స్పష్టమైన కార్యాచరణ ప్రకటించాలని కోరారు. హామీల అమలులో జాప్యం కొనసాగితే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో... మండల ఉపాధ్యక్షుడు రామా గౌడ్, కౌన్సిలర్ దేవులపల్లి శ్రీనివాస్ రెడ్డి, దప్పు సువర్ణ చందు, తలారి యాదయ్య, బ్యాగరి నర్సింలు, ఎండి జాహిద్, అనంత్ రెడ్డి, నత్తి కృష్ణారెడ్డి, చందు, చాకలి కృష్ణ, దండు సత్యం, ఉరడి రాంప్రసాద్, ఊరడి నర్సింలు, శేరి రాజు, పృధ్వీరాజ్, అసిఫ్, ఉపేందర్ రెడ్డి, సోషల్ మీడియా ఇన్ఛార్జ్ రవికుమార్, మహేందర్, చాకలి గూడెం పాండు, శంకరయ్య, రాం చంద్రయ్య, ఎల్లేష్, ప్రవీణ్, రాజు, విద్యార్థులు, నిరుద్యోగ యువత బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# మంచి చదువులు చదివి ప్రతి విద్యార్థి కుటుంబానికి అండగా నిలవాలి

**-మంచి ఆలోచనలు గొప్ప విజయానికి సాంకేతాలు**

**-చేవెళ్ల ఎంఈఓ పురందాస్**







**ఆదాబ్ సైబరాబాద్, చేవెళ్ల :**కాయ కష్టం చేసి మిమ్మల్ని చదివించి మీపై ఒక నమ్మకంతో ఉన్న మీ తల్లిదండ్రులకు, కుటుంబానికి తప్పకుండా అండగా నిలవాలని చేవెళ్ల ఎంఈఓ పురందాస్ శనివారం శ్రీ చైతన్య జూనియర్, డిగ్రీ కళాశాల విద్యార్థులు నిర్వహించిన ఫ్రెషర్స్ పార్టీ లో విద్యార్థులకు సూచించారు. భారత మాజీ రాష్ట్రపతి,ఆదర్శ ఉపాధ్యాయుడు సర్వేపల్లి రాధాకృష్ణన్ సేవలను గుర్తుకు చేసుకోవాలని, ఆయన జీవితం విద్యార్థులకు ఒక మార్గదర్శమని, మనోభావాలకు గురై చెడు ఆలోచనలు చేయడం సరికాదని, మంచి ఆలోచనలు గొప్ప విజయానికి సాంకేతాలని తెలిపారు. విద్యార్థులు పలు ప్రదర్శనలు అందరిని ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో.. ఏఎస్ఐ జగన్, కళాశాల ప్రిన్సిపల్ శేఖర్, కరస్పాండెంట్ శ్రీకాంత్ ముదిరాజ్, డైరెక్టర్లు మనోహర్ రెడ్డి, శ్రీరామ రఘుపతి రెడ్డి, కళాశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆరోగ్యవంతమైన పౌరులే వికసిత్ భారత్‌కు పునాది

**– పోషణ, ఆరోగ్యం, ఫిట్‌నెస్‌పై**

**– అవగాహన ప్రజా ఉద్యమంగా మారాలన్న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి**






**ఆదాబ్ సైబరాబాద్, హైదరాబాద్ :** ఆరోగ్యవంతమైన దేశమే అభివృద్ధి చెందిన భారతదేశానికి పునాది అని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్‌రెడ్డి అన్నారు. 2047 నాటికి వికసిత్ భారత్ లక్ష్యాన్ని సాధించాలంటే ఆరోగ్యం, పోషణ, పారిశుధ్యం, ఫిట్‌నెస్, క్రీడలు, మహిళలు, చిన్నారుల సంక్షేమంపై నిరంతర దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని ఏవీ కళాశాల మైదానంలో కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖకు చెందిన సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ (సీబీసీ) ఆధ్వర్యంలో ఐదు రోజులుగా నిర్వహించిన పోషణ్ మాహ్ కార్యక్రమాల ముగింపు వేడుకల్లో కిషన్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.
ఆరోగ్యకరమైన జీవన విధానం, పోషకాహారంపై అవగాహన కేవలం ప్రభుత్వ కార్యక్రమాలకే పరిమితం కాకుండా ప్రజా ఉద్యమంగా మారాలని ఆయన అన్నారు. విద్యార్థులు, యువత, మహిళలు ఆరోగ్యకరమైన అలవాట్లను ప్రోత్సహించడంలో కీలక పాత్ర పోషించాలని సూచించారు. పోషణ్ మాహ్‌లో భాగంగా నిర్వహించిన క్విజ్, పోస్టర్ తయారీ, వీడియో మేకింగ్, పోషకాహార వంటకాల పోటీలు వంటి కార్యక్రమాలను ఆయన అభినందించారు.

**– ఆహారపు అలవాట్లపై ప్రత్యేక శ్రద్ధ**

ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యంపై వ్యక్తిగత బాధ్యత తీసుకోవాలని కిషన్‌రెడ్డి సూచించారు. సమతుల్యమైన ఆహారం తీసుకోవడంతో పాటు తగినంత నిద్ర, నడక, యోగా, క్రీడలు వంటి శారీరక వ్యాయామాలను రోజువారీ జీవితంలో భాగం చేసుకోవాలని అన్నారు. ఆహారంలో అధికంగా నూనె, చక్కెర వినియోగాన్ని తగ్గించాలని, జంక్ ఫుడ్‌కు దూరంగా ఉండాలని సూచించారు. తాజా, పోషక విలువలతో కూడిన ఇంటి ఆహారానికి ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. చిన్నారులు, యువతలో పెరుగుతున్న జీవనశైలి సంబంధిత ఆరోగ్య సమస్యలపై ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. చిన్న వయసు నుంచే ఆరోగ్యకరమైన అలవాట్లను పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు.

**– మొబైల్ వినియోగాన్ని నియంత్రించాలి**

ప్రస్తుతం పిల్లలు, యువతలో పెరుగుతున్న మొబైల్, ఇతర డిజిటల్ పరికరాల వినియోగాన్ని కూడా నియంత్రించాల్సిన అవసరం ఉందని కిషన్‌రెడ్డి అన్నారు. స్క్రీన్ టైమ్‌కు, శారీరక శ్రమకు మధ్య సమతుల్యత పాటించాలని సూచించారు.

**– డ్రగ్స్‌కు దూరంగా యువత**

డ్రగ్స్ రహిత భారత్ నిర్మాణం ఒక్క ప్రభుత్వంతోనే సాధ్యం కాదని, సమాజంలోని ప్రతి ఒక్కరి భాగస్వామ్యం అవసరమని కిషన్‌రెడ్డి అన్నారు. యువతను మత్తుపదార్థాల బారిన పడకుండా కాపాడేందుకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యాసంస్థలు, పోలీసులు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజలు కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. నషా ముక్త్ భారత్, ఫిట్ ఇండియా వంటి కార్యక్రమాలు ఆరోగ్యవంతమైన, శక్తివంతమైన దేశ నిర్మాణంలో కీలకమైనవని ఆయన పేర్కొన్నారు. ఆరోగ్యం, ఫిట్‌నెస్‌కు సంబంధించిన కార్యక్రమాల్లో ప్రజలు చురుకుగా పాల్గొని ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి తమ వంతు సహకారం అందించాలని కోరారు.

**– అవగాహనతో ఆగిపోకూడదు**

ఈ సందర్భంగా పీఐబీ, సీబీసీ అదనపు డైరెక్టర్ జనరల్ శృతి పాటిల్ మాట్లాడుతూ.. ఐదు రోజుల కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో పోషకాహారం, సమతుల్య ఆహారం, ఆరోగ్యకరమైన జీవన విధానంపై అవగాహన కల్పించామని తెలిపారు.
"అవగాహన కార్యక్రమం ముగింపు కాదు.. కార్యాచరణకు ఆరంభం" అని ఆమె అన్నారు. విద్యార్థులు, కుటుంబాలు అవగాహనను తమ రోజువారీ జీవితంలో ఆచరణలో పెట్టాలని సూచించారు. వ్యక్తిగతంగా, కుటుంబ స్థాయిలో చేసే చిన్న చిన్న మార్పులు కూడా ఆరోగ్యవంతమైన, బలమైన, ఉత్పాదక భారతదేశ నిర్మాణానికి ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో సోమ జగన్మోహన్‌రెడ్డి, ఏవీ ఎడ్యుకేషన్ బోర్డు సభ్యుడు కె. వినోద్‌రెడ్డి, ఏవీ కళాశాల కరస్పాండెంట్, సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖకు చెందిన సీనియర్ అధికారులు, సిబ్బంది, కళాశాల యాజమాన్య ప్రతినిధులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

TGTEL/26/A4985
ADAAB CYBERABAD

# గురువులకు గురుదక్షిణ తెలుగు యూనివర్సిటీలో భిన్నంగా గురుపూజోత్సవం..

**– 'గురుదక్షిణ' కవితా సంకలనం ఆవిష్కరణ**

**– విద్యార్థుల ప్రయత్నాన్ని అభినందించిన రిజిస్ట్రార్ కోట్ల హనుమంతరావు**








**ఆదాబ్ సైబరాబాద్, హైదరాబాద్ :** గురువుల పట్ల గౌరవాన్ని చాటుతూ సురవరం ప్రతాపరెడ్డి తెలుగు యూనివర్సిటీలో గురుపూజోత్సవాన్ని భిన్నంగా నిర్వహించారు. గురువుల గొప్పతనాన్ని కీర్తిస్తూ జర్నలిజం విభాగం విద్యార్థులు, తెలుగు రాష్ట్రాలకు చెందిన కవులు రాసిన కవితలతో రూపొందించిన 'గురుదక్షిణ' కవితా సంకలనాన్ని గురుపూజోత్సవం సందర్భంగా ఆవిష్కరించారు. అంజిబాబు ఫౌండేషన్ ఆర్థిక సహకారంతో ఈ పుస్తకాన్ని రూపొందించారు.పుస్తకాన్ని ఆవిష్కరించిన యూని వర్సిటీ రిజిస్ట్రార్ కోట్ల హనుమంతరావు మాట్లాడుతూ.. కేవలం వారం రోజుల్లోనే చక్కటి కవితలతో, అందమైన రూపకల్పనతో పుస్తకాన్ని తీసుకురావడం అభినందనీయమన్నారు. ఈ ప్రయత్నం విద్యార్థుల్లోని సృజనాత్మకతకు అద్దం పడుతోందని, భవిష్యత్తులో మరిన్ని మంచి పుస్తకాలను తీసుకురావాలని ఆకాం క్షించారు. సంపాదకులు కొండూరి కోటిబాబు, ఎస్. కళ్యాణ్ దాస్, నాగుల అంజిబాబులను అభినందించారు.

గురువుల గొప్పతనాన్ని చాటేలా 'గురుదక్షిణ' పుస్తకం ఉందని రిజిస్ట్రార్ పేర్కొన్నారు. గురుపూజోత్సవం సందర్భంగా తనను తీర్చిదిద్దిన గురువులను స్మరించుకుంటూ తన అనుభవాలను పంచుకున్నారు. ప్రతి ఉపాధ్యాయుడిలోనూ ప్రత్యేక ప్రతిభ ఉంటుందని, జీవితంలో ప్రతి ఒక్కరి నుంచి ఏదో ఒకటి నేర్చుకుంటూనే ఉంటామని అన్నారు.

**– విద్యార్థుల నుంచి కూడా ఉపాధ్యాయులు నేర్చుకోవాలి**

కాలం మారుతున్నా గురువుల ప్రాధాన్యత ఏమాత్రం తగ్గలేదని హనుమంతరావు అన్నారు. గురువులను గౌరవించడం మంచి సంప్రదాయమని పేర్కొన్నారు. విద్యార్థులకు తమ అభిప్రాయాలను, తమకు తెలిసిన విషయాలను స్వేచ్ఛగా వ్యక్తం చేసే అవకాశం కల్పించాలని, అదే సమయంలో ఉపాధ్యాయులు కూడా విద్యార్థుల నుంచి నేర్చుకునే దృక్పథాన్ని కలిగి ఉండాలని సూచించారు.'గురుదక్షిణ' సంకలనంలో తెలుగు యూనివర్సిటీ విద్యార్థులతో పాటు తెలుగు రాష్ట్రాలకు చెందిన సుమారు 60 మంది కవులు గురువుల గొప్పతనాన్ని వివరిస్తూ కవితలు రాశారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమ అధ్యాపకులను ఘనంగా సత్కరించారు.

**– అంజిబాబు ఫౌండేషన్‌కు అభినందనలు**

విద్యార్థుల ఆధ్వర్యంలో రూపొందించిన 'గురుదక్షిణ' కవితా సంకలనానికి ఆర్థిక సహకారం అందించిన అంజిబాబు ఫౌండేషన్ను రిజిస్ట్రార్ అభినందించారు. ఇలాంటి మంచి కార్యక్రమాలను భవిష్యత్తులోనూ కొనసాగించాలని ఫౌండేషన్ వ్యవస్థాపకుడు, సీఈఓ నాగుల అంజిబాబుకు సూచించారు.

**– 'త్రిమూర్తుల' కృషి అభినందనీయం**

జర్నలిజం విభాగం సీనియర్ అధ్యాపకురాలు షేక్ హసీనా మాట్లాడుతూ.. 'గురుదక్షిణ' కవితా సంకలనానికి సంపా దకులుగా వ్యవహరించిన కోటిబాబు, అంజిబాబు, కళ్యాణ్ దాస్ కృషి అభినందనీయమన్నారు. ఈ ముగ్గురిని 'త్రిమూర్తులు'గా అభివర్ణించారు. ఇలాంటి మంచి కార్యక్రమాలకు అధ్యాపకుల సహకారం ఎప్పుడూ ఉంటుందని తెలిపారు.

ప్రధాన సంపాదకుడు కొండూరి కోటిబాబు మాట్లాడుతూ.. 'గురుదక్షిణ' పుస్తకాన్ని తీసుకురావడానికి ప్రోత్సహించిన వైస్‌చాన్స్‌లర్, రిజిస్ట్రార్, జర్నలిజం విభాగాధిపతి, అధ్యాపకులకు కృతజ్ఞతలు తెలిపారు. గురువుల గొప్పతనాన్ని చాటుతూ కవితలు అందించిన కవులందరికీ ధన్యవాదాలు చెప్పారు.

**– గురువులకు సమర్పించిన గురుదక్షిణ**

అంజిబాబు ఫౌండేషన్ సీఈఓ నాగుల అంజిబాబు మా ట్లాడుతూ.. ఫౌండేషన్ ద్వారా చేపట్టిన తొలి కార్యక్రమం గురు పూజోత్సవం రోజున జరగడం ఆనందంగా ఉందన్నారు. తనను విద్యావంతుడిగా తీర్చిదిద్దడంలో సహకరించిన గురువులందరికీ తాను సమర్పించే గురుదక్షిణగా ఈ పుస్తకానికి ఫౌండేషన్ సహకారం అందించానని తెలిపారు.సంపాదకుడు కళ్యాణ్ దాస్ మాట్లాడుతూ.. 'గురుదక్షిణ' కవితా సంకలనానికి సంపా దకుడిగా వ్యవహరించడం గర్వంగా ఉందన్నారు. స్వల్ప వ్యవధిలోనే కవుల నుంచి విశేష స్పందన రావడం ఆనందంగా ఉందని చెప్పారు. గురుపూజోత్సవం రోజే పుస్తకాన్ని ఆవిష్కరించాలనే లక్ష్యంతో అందరూ శ్రమించారని, కవితలు అందించిన కవులం దరికీ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సంగీత విభాగం ఆచార్యులు బి. రాధ, ఓ. విజయ్, జర్నలిజం, తెలుగు తదితర విభాగాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజల ఆస్తులను నిషేధిత జాబితా నుంచి తీసేయాల్సిందే



**సంగారెడ్డి జిల్లా, సెప్టెంబర్ 5:** పటాన్‌చెరు నియోజకవర్గంలోని సింఫనీ పార్క్ హోమ్స్ కాలనీలో 22ఏ పై సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మెదక్ ఎంపీ రఘున ందన్ రావు హాజరయ్యారు. సింఫనీ పార్క్ హోమ్స్‌కు సంబంధించిన 15వందల ఇళ్లను నిషేధిత జాబితాలో పెట్టడంపై కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేశారు. కాలనీ ప్రజల పక్షాన పోరాటం చేస్తామని ఎంపీ హామీ ఇచ్చారు. పఠాన్‌చెరులో 55 ఎకరాల్లో ప్రభుత్వ శాఖల అనుమతులతో సింఫనీ హోమ్స్ నిర్మాణం జరిగిందని ఎంపీ తెలిపారు.రూపాయి రూపాయి కూడబెట్టి, లోన్లు తీసుకుని నిర్మించుకున్న ఇళ్లను రాత్రికి రాత్రి 22 ఏ నిషేధిత జాబితాలో చేర్చడం బాధాకరమని ఎంపీ అన్నారు. 12 ఏళ్ల క్రితం నిర్మాణం జరిగిన కాలనీని ఎలా నిషేధిత జాబితాలో చేరుస్తారని ప్రశ్నించారు. ఎవరు దరఖాస్తు చేశారని 22 ఏ జాబితా నుంచి రేవంత్ రెడ్డి ఇల్లు తొలగించారని నిలదీశారు. అదే తరహాలో ప్రజల ఆస్తులను నిషేధిత జాబితా నుంచి తీసివేయాలని డిమాండ్ చేశారు. తప్పు జరిగిందని రెవెన్యూ మంత్రి క్షమాపణ చెబితే సరిపోదని... జరిగిన తప్పును సరిదిద్దాలని సూచించారు. 22 ఏ జాబితాలో తప్పులకు బాధ్యులైన అధికారులను ప్రభుత్వం శిక్షించాలని ఎంపీ రఘునందన్ డిమాండ్ చేశారు.

# రేవంత్ రెడ్డి వాహనంలో డీజిల్ అయిపోయింది'.. పోలీస్ జీప్‌ను తోసిన బీఆర్ఎస్ కార్యకర్తలు..



**వికారాబాద్ జిల్లా :**కాంగ్రెస్ 1000 రోజుల విఫలపాలనపై రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ పార్టీ శ్రేణుల నిరసన కార్యక్ర మాలు కొనసాగుతున్నాయి. కాంగ్రెస్ విఫల పాలనను ప్రజలకు తెలియ జేయడంలో భాగంగా నిరసన తెలిపేం దుకు వెళ్తున్న కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డిని పోలీసులు అరెస్ట్ చేశారు. వికారాబాద్ జిల్లా దౌల్తాబాద్ మండలంలో బీఆర్ఎస్ ధర్నాకు వెళు ండగా పట్నం నరేందర్ రెడ్డిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అయితే పట్నం నరేందర్ రెడ్డిని తీసుకెళు న్న వాహనంలో సడెన్‌గా డీజిల్ అయిపోవడంతో అక్కడే నిలిచిపోయింది. దీంతో కాంగ్రెస్ సర్కార్ పాలనలో పోలీసుల పరిస్థితి ఎలా ఉందో చూడండి అంటూ బీఆర్ఎస్ శ్రేణులు తమదైన డైలాగ్స్ వర్షం కురిపించారు. సీఎం సొంత నియోజకవర్గంలో డీజిల్ లేదు.. రేవంత్ రెడ్డి వాహనంలో డీజిల్ అయిపోయింది.. రేవంత్ రెడ్డి నియోజకవర్గంలో పోలీసుల బండ్లకే దిక్కులేదు.. డొక్కు బండ్లు పట్టుకొస్తే రోడ్డు మొత్తం జామ్ అయింది.. ఓ గర్భిణీని అంబులెన్స్‌లో తీసుకువస్తుంటే ఈ పోలీసు వాహనం అడ్డుగా ఉండటంతో ఎమర్జెన్సీ వెహికల్ నిలిచిపోయిందని ఓ కార్యకర్త చెబుతుండటం వీడియోలో చూడొచ్చు.బీఆర్ఎస్ కార్యకర్తలంతా కలిసి డీజిల్ లేక ఆగిపోయిన ఆ పోలీస్ వాహనాన్ని ముందు తోసి అంబులెన్స్ వెళ్లేందుకు మార్గం సుగమం చేశారు.

# ఉపాధ్యాయుల కంటతడి ఏ దేశానికి, ఏ రాష్ట్రానికి మంచిది కాదు



**హైదరాబాద్ :**ఉపాధ్యాయ దినోత్సవం శు భాకాంక్షలు తెలిపిన బండి సంజయ్ఉపాధ్యాయ లు అర్ధాకలితో అలమటిస్తున్నారని ఆవేదన ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ఉపాధ్యాయుల కన్నీళ్లతో ఏ దేశం కానీ, రాష్ట్రం కానీ బాగుపడదని, ఈ పచ్చి నిజాన్ని కాంగ్రెస్ పాలకులు తక్షణమే గ్రహించాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ... ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ అర్ధాకలితో అలమటిస్తూ విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దుతున్న గురువులందరికీ శుభాకాంక్షలు తెలిపుతున్నానని అన్నారు. రాష్ట్రంలో పీఆర్సీ అమలు కాకపోయినా, డీఏలు ఇవ్వకపోయినా ఓర్పుతో ఉపాధ్యాయులు విద్యార్థులకు పాఠాలు బోధిస్తున్నారని కొనియా డారు. బడినే సర్వస్వంగా భావించి కొవ్వొత్తిలా కరిగిన రిటైర్డ్ టీచర్లు, రిటైర్మెంట్ బెనిఫిట్స్ రాక మలిసంధ్యలో ఆఫీసుల చుట్టూ కాళ్లకు చెప్పులరిగేలా తిరగడం అత్యంత విచారకరమ న్నారు.స్వయంగా ముఖ్యమంత్రే విద్యాశాఖ మంత్రిగా వ్యవహరిస్తున్నప్పటికీ ఉపాధ్యాయుల కనీస సమస్యలు కూడా పరిష్కారానికి నోచుకోకపోవడం శోచనీయమని మండిపడ్డా రు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా గురువులకు ఉచిత హామీల పాఠాలు చెప్పడం మానేసి, వారి నేర్చుకోవాలని ఎద్దేవా చేశారు. టీచర్స్ డే రోజైనా ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులు, సమస్యల పరిష్కారంపై స్పష్టమైన హామీ ఇవ్వడమే ఉపాధ్యాయ లోకానికి ఇచ్చే నిజమైన గౌరవమని బండి సంజయ్ స్పష్టం చేశారు.

# కాంగ్రెస్ పాలనకు చరమగీతం పాడేందుకు ప్రజలు సిద్ధం



**నాగర్ కర్నూల్ :** రైతుల కరెంటు కట్ చేసి కష్టాలకు గురి చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం, రేవంత్ సర్కార్ అధికారాన్ని కట్ చేసేందుకు రైతులు, ప్రజలు సిద్ధంగా ఉన్నారని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ వెయ్యి రోజుల అసమర్ధ పాలనకు నిరసనగా నాగర్ కర్నూల్‌లో మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో నిరసన నిర్వహించారు.స్థానిక వెలమ ఫంక్షన్ హాల్ నుంచి సబ్‌స్టేషన్ వరకు రైతులు, ట్రాక్టర్లతో భారీ నిరసన ర్యాలీని చేపట్టి హౌసింగ్ బోర్డ్ కాలనీ వద్ద సబ్ స్టేషన్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ కేసీఆర్ 24 గంటల ఉచిత విద్యుత్తు , సకాలంలో విత్తనాలు, ఎరువులు, రైతుబంధు, ప్రభుత్వ మద్దతు ధరతో ధాన్యం కొనుగోలు వంటి బృహత్తర కార్యక్రమాలను రైతుల కోసం చేసిన గొప్ప నాయకుడని కొనియాడారు. ముఖ్యమంత్రిగా కేసీఆర్ ఇచ్చిన వసతులు రేవంత్ రెడ్డి ఎందుకు ఇవ్వడని రైతులు ప్రశ్నిస్తున్నారన్నారు. తాము ఇంతకంటే గొప్పగా రేవంత్ రెడ్డి ఇస్తాడని నమ్మి మోసపోయామని రైతులు బాధపడుతున్నారని వెల్లడించారు.తెలగాణ రైతుల పాలిట శనిగా కాంగ్రెస్ సర్కార్ మారిందని దుయ్యబట్టారు. రైతులకు నీరు ఇవ్వకపోతే ఏ తంటా ఉండబోదని గ్రహించి కృష్ణ, గోదావరి నదులలో సమృద్ధిగా నీరు ఉన్న నీటిని ఎత్తిపోయడానికి చేసిన నిర్లక్ష్యమే నేడు తెలంగాణ రైతుల కొంప ముంచిందన్నారు.

# 3 నెలల ఉచిత బియ్యం పంపిణీ నేటితో ముగింపు



**హైదరాబాద్ :**రాష్ట్రంలో మూడు నెలల ఉచిత బియ్యం పంపిణీ ఇవాళ్టితో ముగియనుంది. అర్హులైన రేషన్ కార్డుదారులు సాయంత్రం వరకూ బియ్యం తీసుకోవాలని పౌర సరఫరాల శాఖ సూచించింది. అయితే ప్రభుత్వం ఇటీవల ప్రారంభించిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ నత్తనడకన సాగుతోంది. ప్రింటింగ్ పూర్తయినా స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీకి నోచుకోవడం లేదని లబ్ధిదారులు చెబుతున్నారు.రాష్ట్రంలో రేషన్ కార్డుదారులకు 3 నెలల రేషన్ బియ్యం పంపిణీ నేటితో ముగియనుంది. దేశవ్యాప్తంగా గోదాముల్లో నిల్వలు పేరుకుపోవడం, సూపర్ ఎల్?నినో కారణంగా ఆగస్టు, సెప్టెంబర్, అక్టోబరుకు సంబంధించి 3 నెలల రేషన్ బియ్యం ప్రభుత్వం ఒకేసారి పంపిణీ చేసింది. నెల రోజుల పాటు చౌక ధరల దుకాణాల వద్ద రద్దీ కనిపించింది. అయితే సాంకేతిక సమ స్యలు, కార్డుదారుల గందరగోళం వల్ల డీలర్లపై తీవ్ర ఒత్తిడి పెరగడంతో అధికారులు పంపిణీ గడు వును 5 రోజులు పొడిగించారు. ఈ గడువు ఇవాళ సాయంత్రంతో ముగుస్తుంది. లబ్ధిదారులు సాయంత్రంలోగా బియ్యం తీసుకోవాలని పౌర సరఫరాల శాఖ సూచించింది.నిత్యవసరాలూ 'చౌక' గా ఇవ్వండి : 3 నెలల కోటా ఒకేసారి ఇవ్వడం వల్ల బియ్యం నిల్వ ఉండి, పురుగులు పట్టి పాడైపో తున్నాయని లబ్ధిదారులు అంటున్నారు. నెలనెలా రేషన్ ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరుతు న్నారు. అయితే నిత్యవసరాల ధరలు ఆకాశాన్నంటుతున్న తరుణంలో ప్రభుత్వం ఉప్పు, పప్పు, పంచదార, కారం, , గోధుమపిండి, వంట నూనె కూడా కోటాలోనే ఇవ్వాలని కోరుతున్నారు.

# రాజ్యాంగం కల్పించిన ఆ స్వేచ్ఛ ఇక ముస్లింలకు వర్తించదా?



సహారన్‌పుర్ కలెక్టరేట్‌లో మసీదు కూల్చివేత రాజ్యాంగ మత స్వేచ్ఛపై ఓవైసీ ప్రశ్న 1911 నాటి రికార్డులు ఉన్నాయన్న ఓవైసీ కోర్టు ఆదేశాలతో కూల్చివేత చేపట్టిన అధికారులు ఘటనతో ఉత్తర్‌ప్రదేశ్‌లో రాజకీయ దుమారం ఉత్తర్‌ప్రదేశ్‌లోని సహారన్‌పుర్ కలెక్టరేట్ ప్రాంగణంలోని మసీదు కూల్చివేతపై ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఓవైసీ తీవ్రంగా స్పందించారు. ముస్లింలకు రాజ్యాంగం కల్పించిన మత స్వేచ్ఛ ఇక వర్తించదా? అని ప్రశ్నించారు. శనివారం తెల్లవారుజామున 5 గంటలకు మసీదును కూల్చివేసినట్లు తెలిపారు. మసీదు ఉనికిని నిరూపించే 1911 నాటి రికార్డులు కమిటీ వద్ద ఉన్నాయని ఓవైసీ చెప్పారు. శతాబ్దానికి పైగా అక్కడ ప్రార్థనలు జరుగుతున్నాయని తెలిపారు. ఇది 'వక్ఫ్ బై యూజర్' పరిధిలోకి వస్తుందని పేర్కొన్నారు.ఏళ్ల తరబడి అక్కడ ప్రార్థనలు జరుగుతున్న నేపథ్యంలో ప్రభుత్వం ఇప్పుడు ఆ భూమిపై హక్కు ఎలా కోరుతుందని ఓవైసీ ప్రశ్నించారు. "మసీదు ముందే ఉంది.. కలెక్టరేట్ ఆ తర్వాత వచ్చింది" అని వ్యాఖ్యానించారు. మసీదును కూల్చేందుకు బుల్డోజర్ ఉపయోగించడాన్ని తప్పుబట్టారు. "నా మత స్వేచ్ఛ మీ దయపై ఆధారపడి లేదు" అని స్పష్టం చేశారు.కోర్టు ఆదేశాల మేరకే కూల్చివేత చేపట్టినట్లు అధికారులు తెలిపారు. మసీదును ప్రభుత్వ భూమిపై ఉన్న అక్రమ నిర్మాణంగా కోర్టు గతంలో ప్రకటించింది. ముస్లిం పక్షం దాఖలు చేసిన అప్పీల్‌ను జిల్లా న్యాయస్థానం శుక్రవారం తిరస్కరించింది. దీంతో శనివారం భారీ భద్రత మధ్య కూల్చివేత చేపట్టారు. ఈ ఘటనపై రాజకీయంగా దుమారం రేగింది. సహారన్‌పుర్ వెళ్లేందుకు సిద్ధమైన సమాజ్‌వాదీ పార్టీ ఎంపీ ఇక్రా హసన్‌ను పోలీసులు ఇంటి నుంచి బయటకు రాకుండా అడ్డుకున్నారని ఆమె వర్గం తెలిపింది. ఆమె నివాసం వద్ద భారీగా బలగాలను మోహరించారు. కాంగ్రెస్ ఎంపీ ఇమ్రాన్ మసూద్ కూడా కూల్చివేతను తప్పుబట్టారు. భూమి రికార్డులు, వక్ఫ్ బోర్డు అంశాలను ఆయన ప్రస్తావించారు. ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించే అవకాశం ఇవ్వలేదని ఆరోపించారు. ఈ పరిణామంతో పశ్చిమ ఉత్తర్‌ప్రదేశ్‌లో రాజకీయ వేడి మరింత పెరిగింది.

## సీఎంతో చర్చలు ఫలప్రదంగా ముగుస్తాయని ఆశిస్తున్నాం



**అమరావతి, సెప్టెంబర్ 5:** ముఖ్యమంత్రి చంద్రబాబుతో ఉద్యోగ సంఘాల ప్రతినిధిలు భేటీకానున్నాయి. ఇందులో భాగంగా (శనివారం) ఉదయం ఉద్యోగ సంఘాల ప్రతినిధులు ఉండవల్లిలోని ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా ఏపీ ఎన్జీవో అధ్యక్షుడు విద్యాసాగర్ మాట్లాడుతూ.. సీఎం చంద్రబాబు ఉద్యోగ సంఘాలను చర్చలకు పిలవడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. సీఎం వద్ద తమ సమస్యలు అన్నింటినీ ప్రస్తావిస్తామని చెప్పారు. సీఎంతో చర్చలు ఫలప్రదంగా ముగుస్తాయని ఆశిస్తున్నట్లు తెలిపారు.సీఎంతో సానుకూలమైన ఫలితాలు వస్తాయని అనుకుంటున్నామని విద్యాసాగర్ తెలిపారు. ప్రభుత్వంతో చర్చల ద్వారానే సమస్యలు పరిష్కారమవుతాయి తప్ప ఆందోళన వల్ల ఏం సాధించలేమని చెప్పారు. గతంలో జీవోఎంతో ఆరు గంటల పాటు చర్చలు జరిపామని.. ఔట్సోర్సింగ్ ఉద్యోగులను ప్రభుత్వ పథకాలలో భాగస్వామ్యం చేయాలని కోరుతున్నామని అన్నారు. ప్రభుత్వం చర్చలకు పిలిచినందున రాష్ట్ర కార్యవర్గ సమావేశాన్ని వాయిదా వేసుకుని మరీ వచ్చినట్లు వెల్లడించారు. చర్చల్లో సానుకూల ఫలితాలు వస్తాయని భావిస్తున్నామని విద్యాసాగర్ పేర్కొన్నారు.

# మన దృష్టి ఆ పిల్లల సంక్షేమంపైనే ఉండాలి

**అమరావతి, సెప్టెంబర్ 5:** చట్టంతో వైరుధ్యం ఉన్న పిల్లవాడైనా.. రక్షణ, సంరక్షణ అవసరమైన పిల్లవాడైనా.. మన దృష్టి ఎల్లప్పుడూ ఆ పిల్లల సంక్షేమం పైనే ఉండాలని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ లీసా గిల్ అన్నారు. అవసరాన్ని బట్టి అమల్లోకి తెచ్చిన వివిధ సవరణలు, సంస్కరణలు మన దేశంలోని పిల్లల హక్కులు, ఆత్మగౌరవం, భవిష్యత్‌ను పరిరక్షించడానికి ఒక బలమైన పునాదిని అందించాయని పేర్కొన్నారు. పిల్లలు సామాజిక నిర్లక్ష్యానికి, పేదరికానికి బాధితులుగా మారుతుంటారని, పిల్లలలో సహజంగానే ఒక ప్రత్యేకమైన సున్నితత్వం ఉంటుందని ఆమె అన్నారు. శనివారం జరిగిన ఓ కార్యక్రమంలో జస్టిస్ లీసా గిల్ మాట్లాడుతూ.. 'వివిధ జువైనల్ జస్టిస్ బోర్డులు, చైల్డ్ వెల్ఫేర్ కమిటీలు, చైల్డ్ ప్రొటెక్షన్ సొసైటీలు, చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్లు, స్పెషల్ జువైనల్ పోలీస్ యూనిట్లు అన్ని జిల్లాల్లోని ప్రత్యేక చైల్డ్ కేర్ హోమ్‌ల ఏర్పాటు, పనితీరు గురించి మాట్లాడుకుంటాం. చట్టం లక్ష్యాలు,




ఉద్దేశాలకు అనుగుణంగా పిల్లలకు అనుకూలమైన విధానాలను అవలంబించడం గురించి మాట్లాడుతాం. ఇది పునరావాస న్యాయం, సంస్థాగత జవాబుదారీతనంపై ఆధారపడి ఉంటుంది. మన దత్తత ప్రక్రియలను సరళీకృతం చేశామని కూడా గర్వంగా చెప్పుకుంటాం'. 'నిజానికి ఈ రోజు ఇక్కడ చేరిన మనమందరం మనల్ని మనం ప్రశ్నించుకోవాలి. మన ప్రయత్నాలలో మనం ఎంతవరకు విజయం సాధించాం? చట్టంతో వైరుధ్యం ఉన్న పిల్లల సంఖ్య తగ్గిందా? సంరక్షణ, రక్షణ అవసరమైన పిల్లల సంఖ్యలో తగ్గుదల ఉందా? వారి జీవితాలను తిరిగి నిర్మించుకోవడానికి తగిన సౌకర్యాలను మనం వారికి అందించగలుగుతున్నామా? మన అబ్జర్వేషన్ హోమ్‌లు, స్పెషల్ హోమ్‌లు, భద్రతా కేంద్రాలు అని పిలవబడే ప్రదేశాలలో సౌకర్యాలు ప్రమాణాలకు అనుగుణంగా ఉన్నాయా? మనం మన పిల్లలను సరిగ్గా కాపాడు కోగలుగుతున్నామా?'.. 'నిజానికి ఈ పిల్లలే మన దేశపు భవిష్యత్. మన భవిష్యత్ ఈ పిల్లల భద్రతపైనే ఆధారపడి ఉంది. మనం చాలా దూరం వచ్చాం. కానీ, ఇక్కడ కూర్చున్న మనలో ప్రతి ఒక్కరికీ మన వ్యవస్థలో ఉన్న స్పష్టమైన, నిలకడలేని లోపాల గురించి బాగా తెలుసు. ఆ లోపాలు మన కళ్లముందే స్పష్టంగా కనిపిస్తున్నాయి. నా దగ్గర పూర్తి గణాంకాలు, వివరాలు ఉన్నప్పటికీ, ఈ సమయంలో నేను ఆ వివరాల్లోకి వెళ్లడం లేదు. నైపుణ్యం కలిగిన సిబ్బంది కొరతతో మనం ఇబ్బంది పడుతున్నాం'.. 'పిల్లలకు అనుకూలమైన విధానాలను అమలు చేయడంలో స్థిరత్వం లేకపోవడం, మనందరిలోనూ ఒక రకమైన నిర్లక్ష్యం, మూస ధోరణి కనిపిస్తాయి. మనం ఎదుర్కొంటున్న మరొక పెద్ద సవాలు డిజిటల్ ప్రపంచం నుంచి వస్తోంది. సైబర్ బుల్లీయింగ్, ఆన్‌లైన్ బాల లైంగిక వేధింపులు, పిల్లలకు అందుబాటులో ఉన్న అపరిమితమైనడిజిటల్ ఎక్స్‌పోజర్ ఇవన్నీ మనం తక్షణమే పరిష్కరించాల్సిన సమస్యలు. మనం మౌనంగా ప్రేక్షకులుగా ఉండిపోలేం. మన పిల్లలను కాపాడుకోవడానికి లా ఎన్‌ఫోర్స్‌మెంట్ చట్టపరమైన, మానసిక మద్దతు వేగంగా అభివృద్ధి చెందాలి. కేవలం చర్చలు జరిపి, వాటిని ముందుకు తీసుకెళ్లకుండా వదిలేసే వెసులుబాటు మనకు లేదు' అని తెలిపారు.

# రాష్ట్రంలో ఇంకా ప్రారంభం కానీ డిగ్రీ కళాశాలలు – పూర్తికానీ కౌన్సెలింగ్ ప్రక్రియ

**అమరావతి:** ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల ఫలితాలు విడుదలై నాలుగు నెలలు గడిచినా ఇంతవరకు డిగ్రీ కోర్సుల్లో ప్రవేశాల కౌన్సెలింగ్ జరగలేదు. డిగ్రీ కోర్సుల్లో చేరాలనుకున్న విద్యార్థులు గత 140 రోజులుగా ఎదురుచూడాల్సి వస్తోంది. ఇంజినీరింగ్ కౌన్సెలింగ్ రెండు విడతలు పూర్తయి తరగతులు ప్రారంభమయ్యాయి. కానీ డిగ్రీ ప్రవేశాల సీట్ల కేటాయింపును ఉన్నత విద్య కమిషనరేట్ తరచూ వాయిదా వేస్తోంది. కొన్ని ప్రైవేటు యాజమాన్యాలు కళాశాలలను ఒక చోటు నుంచి మరో చోటుకు మార్చుకునేందుకు అవకాశం కల్పించేందుకే ఈ జాప్యం చేస్తున్నట్లు విమర్శలు వ్యక్తమవుతున్నాయి. డిగ్రీలో అన్ని కోటాలు కలిపి ఏటా 1.79 లక్షల మంది వరకు ప్రవేశాలు పొందుతున్నారు. సాఫ్ట్‌వేర్ ఉద్యోగాల లభ్యత తక్కువగా ఉండడం: బీఎస్సీ, బీకాం, బీసీఏ లాంటి కోర్సులతో ఉద్యోగాలు లభిస్తున్నందున వాటిల్లో చేరేందుకు విద్యార్థులు ఆసక్తి చూపుతున్నారు. ప్రవేశాల ఆలస్యం ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో సీట్ల భర్తీపైనా



ప్రభావం చూపుతోంది. ఇంటర్మీడియట్ ఫలితాలకు డిగ్రీ ప్రవేశాలకు మధ్య ఉన్న విరామ సమయంలో ప్రైవేటు యాజమాన్యాలు విద్యార్థులను ఆకర్షిస్తున్నాయి. తరచూ మారుస్తూ : ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల ఫలితాలు ఏప్రిల్ 15న విడుదలయ్యాయి. డిగ్రీ ప్రవేశాలకు ఆగస్టు 4న ఉన్నత విద్య కమిషనరేట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. మొదట ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం ఆగస్టు 26న సీట్ల కేటాయింపు పూర్తి చేసి, 27 నుంచి తరగతులు ప్రారంభించాలి. కానీ సీట్ల కేటాయింపును ఈ నెల 2కు వాయిదా వేశారు. ఇప్పుడు తాజాగా ఏడో తేదీకి వాయిదా పడింది. మొదటి విడత ముగిసిన తర్వాత రెండో విడత, స్పాట్, యాజమాన్య కోటా సీట్ల భర్తీ ప్రక్రియ ఉంటుంది. ఇవన్నీ పూర్తయ్యేందుకు మరో 10 రోజులకు పైగా సమయం పడుతుంది. సెప్టెంబరు మధ్యలో తరగతులు ప్రారంభమైతే విద్యా సంవత్సరం పూర్తయ్యేందుకు ఇబ్బందులు వస్తాయని యాజమాన్యాలు పేర్కొంటున్నాయి. ప్రవేశాలు ఆలస్యం కాకుండా: సకాలంలో తరగతులు ప్రారంభించాలనే ఉద్దేశంతో పది, ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల ఫలితాలను వేగంగా ఇస్తున్నారు. ప్రణాళిక ప్రకారం ప్రవేశాలు మాత్రం ముగియడం లేదు. మూడేళ్ల డిగ్రీలో చివరి ఏడాది మొత్తం అప్రెంటిస్‌షిప్ ఉండేలా కోర్సులను ఉన్నత విద్యా మండలి రూపొందించింది. వీటిని ఈ ఏడాది నుంచి అమలు చేసేందుకు ప్రతిపాదనలను ఉన్నత తిరస్కరించింది. ఈ కోర్సుల కోసం కళాశాలల నుంచి అంగీకారం తీసుకుని, కౌన్సెలింగ్ నిర్వహించేందుకు ఆలస్యమవుతుందంటూ ప్రతిపాదనలను పక్కన పెట్టేసింది. అటు అప్రెంటిస్‌షిప్ డిగ్రీలు ప్రవేశ పెట్టకపోగా ఇటు కౌన్సెలింగ్‌లోనూ జాప్యమే జరిగింది.

## కర్నూలులో రూ.2 కోట్ల అభివృద్ధి పనులకు మంత్రి టీజీ భరత్ శంకుస్థాపన

**కర్నూలు, సెప్టెంబరు 5:** జిల్లాలోని మార్కెట్ యార్డులో రూ. 50 లక్షల వ్యయంతో చేపడుతున్న షెడ్ నిర్మాణానికి మంత్రి టీజీ భరత్ శంకుస్థాపన చేశారు. వీటితో పాటు జిల్లాలో మొత్తం రూ. 2 కోట్ల అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన ప్రజలనుద్దేశించి మాట్లాడారు. రైతుల సౌకర్యార్థం జిల్లా మార్కెట్ యార్డులో నూతన షెడ్ నిర్మాణాన్ని చేపట్టినట్టు మంత్రి తెలిపారు. దీంతో పాటు రానున్న రోజుల్లో యార్డులో 30 నుంచి 40 వరకు కొత్త షాపులు నిర్మించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని ఆయన వెల్లడించారు.



రైతుల కృషి వల్లే ఈ ఏడాది మార్కెట్ యార్డు ఆదాయం రూ. 8 కోట్లకు పెరిగిందన్నారు. రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. గతంలో ఉల్లిధరలు పడిపోయిన సమయంలో సీఎం చంద్రబాబు వెంటనే స్పందించి రైతులకు అండగా నిలిచిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. కర్నూలు నగరంలో నెలకొన్న సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని మంత్రి భరత్ అన్నారు. కూటమి ప్రభుత్వ హయాంలో ప్రజలు సుఖసంతోషాలతో వర్ధిల్లుతున్నారన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం పాలన సాగిస్తోందన్నారు.

## ఇక రాజకీయాల నుంచి తప్పుకుంటా.. వచ్చే ఎన్నికల్లో పోటీ చేయను



**అమరావతి:** ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రు డు సంచలన ప్రకటన చేశారు. తాను ఇకపై రాజకీయాల నుంచి శాశ్వతం గా తప్పుకుంటున్నట్లు ఆయన ప్రకటి ంచారు. వచ్చే ఎన్నికల్లో పోటీ చేయబోనని స్పష్టం చేశారు. నర్సీపట్నంలో జరిగిన తన జన్మదిన వేడుకల సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. వయసు పైబడటం వల్ల విశ్రాంతి తీసుకోవాలనే ఉద్దేశం తోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపిన అయ్యన్న, అసెంబ్లీ స్పీకర్‌గా తనకు మిగిలి ఉన్న మూడేళ్ల పదవీకాలంలో నియోజకవర్గంలో పనులు, అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి చేయడానికి ప్రాధాన్యమిస్తానని ప్రకటించారు. గత 31 ఏళ్లుగా తన పుట్టినరోజు సందర్భంగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించే సాంప్రదాయాన్ని కొనసాగిస్తున్నామన్నారు. మరోవైపు, రేపు (సెప్టెంబరు 6) నర్సీపట్నంలో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, ఎంపీ చింతకాయల విజయ్ ఆధ్వర్యంలో 'బీసీ ఐక్య వేదిక సదస్సు' నిర్వహించనున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు కూటమి ప్రభుత్వం 34 శాతం రిజర్వేషన్లు కల్పించి విద్య, ఉద్యోగాల్లో ప్రాధాన్యం ఇస్తుంటే, వైసీపీ మాత్రం బీసీల హక్కులపై రాజకీయం చేస్తూ కుట్రలు పన్నుతోందని టీడీపీ నేతలు మండిపడ్డారు. వైసీపీ కుట్రలను తిప్పికొట్టేందుకు బీసీ వర్గాలన్నీ ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు.

# మేం సిద్ధం.. స్థానిక పోరు నుంచి చంద్రబాబులా పారిపోం


**అమరావతి:** స్థానిక ఎన్నికల్లో అన్ని స్థానాల్లో పోటీ చేస్తామన్న గుడివాడ అమర్నాథ్ ఎన్నికల్లో పోటీ చేయడానికి కూటమి పార్టీలు వణుకుతున్నాయని ఎద్దేవా ఎన్నికల నుంచి తప్పించుకునేందుకు దిగజారుడు యత్నాలు చేస్తున్నారని విమర్శత్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాల్లో వైసీపీ కచ్చితంగా పోటీ చేసి తీరుతుందని ఆ పార్టీ నేత, మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ స్పష్టం చేశారు. తమ అధినేత జగన్ ఎప్పుడూ ఎన్నికల బరి నుంచి తప్పించుకునే నాయకుడు కాదని అన్నారు. వైసీపీ హయాంలో స్థానిక ఎన్నికలు నిర్వహించినప్పుడు చంద్రబాబు భయపడి పారిపోయారని ఎద్దేవా చేసిన ఆయన, ప్రజాస్వామ్యంలో గెలుపోటములను ప్రజల తీర్పు ద్వారానే తేల్చుకోవాల్సి ఉంటుందన్నారు. స్థానిక పోరును ఎదుర్కొనేందుకు తమ పార్టీ అన్ని విధాలా సమరసన్నాహాలతో సిద్ధంగా ఉందని వెల్లడించారు. తెలుగుదేశం, జనసేన, బీజేపీలు



కూటమిగా ఒక్కటైనప్పటికీ, స్థానిక ఎన్నికల్లో పోటీ చేసేందుకు వణుకుతున్నాయని అమర్‌నాథ్ ఎద్దేవా చేశారు. అధికార బలాన్ని ఉపయోగించి స్థానిక సమరాన్ని వాయిదా వేసేందుకు, ఎన్నికల నుంచి తప్పించుకునేందుకు కూటమి నేతలు దిగజారుడు యత్నాలు చేస్తున్నారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీల విఫలంపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి మొదలైందని, ఈ స్థానిక ఎన్నికల ఫలితాలతో తమ అసలు రంగు బయటపడుతుందనే భయంతోనే కూటమి నాయకులు జంకుతున్నారని ఆయన వ్యాఖ్యానించారు.

# పోలవరం నుంచి ఉత్తరాంధ్రకు గోదావరి జలాలు.. చంద్రబాబు చేతుల మీదుగా విడుదల

**తిరుపతి జిల్లా:** తిరుపతి జిల్లాలోని సతీశ్? ధావన్ అంతరిక్ష కేంద్రం శిషార్‌రి సరికొత్త రికార్డు సృష్టించింది. శుక్రవారం తెల్లవారుజామున శ్రీహరికోట నుంచి ప్రయోగించిన జీఎస్ఎల్‌వీ-ఎఫ్-17 రాకెట్ ప్రయోగం విజయవంతమైంది. ఈ రాకెట్ ద్వారా ఈవోఎస్-05 అనే అత్యాధునిక భూపరిశీలన ఉపగ్రహాన్ని అంతరిక్షంలోకి పంపారు. జీఎస్ఎల్‌వీ రాకెట్ మోసుకెళ్లిన అత్యంత బరువైన ఉపగ్రహం (2,367 కిలోలు) ఇదే కావడం విశేషం. ఇది భూమికి దాదాపు 31,026 కిలోమీటర్ల ఎత్తులో ఉన్న కక్ష్యలో స్థిరపడి దేశంలో వచ్చే తుపాన్లు, వరదలు, అడవుల్లో మంటలు వంటి ప్రకృతి వైపరీత్యాలను ఎప్పటికప్పుడు ముందే పసిగట్టి, స్పష్టమైన సమాచారాన్ని అందిస్తుంది. శుక్రవారం తెల్లవారుజామున చేపట్టిన ఇస్రో జీఎస్ఎల్‌వీ ఎఫ్-17 ప్రయోగం విజయవంతమైంది. ఇది 2,367 కిలోల బరువున్న అత్యాధునిక భూ పరిశీలన ఉపగ్రహాన్ని అత్యంత కచ్చితత్వంతో నిర్దేశిత కక్ష్యలో ప్రవేశపెట్టింది. వాతావరణం సవాలుగా మారినప్పటికీ, వరుణ దేవుడు ఆశీర్వదించినట్లుగా అనిపించింది. శ్రీహరికోటలో తెల్లవారుజాము 2 గంటల నుంచే వర్షం కురుస్తోంది. ప్రయోగ సమయంలో వర్షం కాస్త తగ్గినప్పటికీ, రాకెట్ నుంచి ఉపగ్రహం వేరుపడిన తర్వాత మళ్లీ తీవ్రమైంది. ఏమాత్రం వెనకడుగు వేయకుండా ప్రయోగ వీక్షణ గ్యాలరీలోని సుమారు 1,000 నుంచి 1,500 మంది సందర్శకులు వర్షంలో



తడుస్తూనే ఈ అద్భుత దృశ్యాన్ని ప్రత్యక్షంగా వీక్షించారు. చేదు జ్ఞాపకాలను చెరిపివేస్తూ : గత వైఫల్యాల చేదు జ్ఞాపకాలను సమర్థవంతంగా చెరిపివేస్తూ ఇస్రో శాస్త్రవేత్తలు ఈ మిషన్‌ను అద్భుతమైన కచ్చితత్వంతో నిర్వహించారు. ఈ ఏడాది జూలైలో షార్ కేంద్రం నుంచి స్కైరూట్ సంస్థకు చెందిన ప్రైవేట్ ప్రయోగం (విక్రమ్-1) జరిగినప్పటికీ ఈ ఏడాదిలో ఇస్రో చేపట్టిన పూర్తి స్థాయి విజయవంతమైన ప్రయోగం ఇదే కావడం విశేషం. మిషన్?కు సంబంధించిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి :మిషన్ పేరు: జీఎస్ఎల్‌వీ ఎఫ్-17 / ఈఓఎస్?-05డేట్? అండ్? టైం: 2026, సెప్టెంబర్ 4, తెల్లవారుజామున 2:55 గంటలకురాకెట్ పొడవు: 51.7 మీటర్లు. మొత్తం బరువు: 420.5 టన్నులు. దశలు: మొత్తం 3 దశలు. ఉపగ్రహం బరువు: 2,367 కిలోలు. ఉపగ్రహం ప్రత్యేకత: ఇది ప్రపంచంలోనే మొట్టమొదటి హైపర్‌స్పెక్ట్రల్ జియోస్టేషనరీ (భూ-స్థిర) ఉపగ్రహం. అలాగే ఇది అత్యాధునిక భూ పరిశీలన అంతరిక్ష నౌక. లక్ష్య కక్ష్య: సబ్-జీటీఓ. దీని పెరీజీ (భూమికి అత్యంత దగ్గరి దూరం) 170 కి.మీ, అపోజీ (భూమికి అత్యంత దూరపు దూరం) 28,934 కి.మీ. అంచనాలకు మించి: ఉపగ్రహాన్ని 29,000 కి.మీ ఎత్తులో ఉన్న సబ్-జీటీఓ కక్ష్యలో ఉంచడం లక్ష్యం. జీఎస్?ఎల్?వీ అద్భుత పనితీరు కారణంగా, ఇది 31,026 కి.మీ ఎత్తును చేరుకుంది. రికార్డులు: జీఎస్?ఎల్?వీ ఇది 19వ ప్రయోగం ఇది ఇస్రో చేపట్టిన 103వ కక్ష్య మిషన్

## విజయసాయిరెడ్డిని సజ్జల కొట్టింది నిజమే

**నెల్లూరు, సెప్టెంబర్ :**

మాజీ ఎంపీ విజయసాయిరెడ్డిపై తెలుగుదేశం పార్టీ నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. వైసీపీ నేత సజ్జల రామకృష్ణారెడ్డి.. విజయసాయిరెడ్డిని కొట్టింది నిజమేనని తెలిపారు. మంగళగిరిలో ప్లీనరీ జరిగేటప్పుడు రెస్ట్ రూమ్‌లో వేదికపై ఎవరితో మాట్లాడించాలనే విషయంపై వీరిద్దరి మధ్య వివాదం తలెత్తి, మాటామాటా పెరిగి కొట్టింది వాస్తవమేనని చెప్పుకొచ్చారు. ఆ విషయం చాలామంది నేతలకు తెలుసునని అన్నారు. విజయసాయికి వైసీపీలో 72 అవమానాలు జరిగాయని చెప్పారు. ఆయన నెల్లూరు లోక్‌సభ నుంచి పోటీ చేసినప్పుడు ఎంత నీచంగా, ఘోరంగా మాట్లాడారో అందరికీ తెలుసునని పేర్కొన్నారు. (మంగళవారం) నెల్లూరులో ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. తనకు ఒక్కడికే తెలిసి మరో ఘోర అవమానం జరిగిందని అన్నారు. విజయసాయి తన సొంతూరైన తాళ్లపూడికి వచ్చినప్పుడు, కాకుపల్లి సెంటర్‌లో వంద వాహనాలతో ఘనంగా స్వాగతం పలికారని వెల్లడించారు. దానిపై విజయసాయిని సజ్జల దారుణంగా దూషించారని చెప్పుకొచ్చారు. ఆ మాటలు చెప్పలేని విధంగా ఉన్నాయని అన్నారు.



EDITOR PRINTER AND PUBLISHER OWNED BY BILLALPURSARA SHIVA KUMAR, PRINTING AT RIYAZ PRINTING PRESS, S NO 22-8-161, BEHIND NAYAAB HOTEL, CHATTA BAZAR, HYDERABAD, TELANGANA - 500002 AND PUBLISHED FROM H.NO: 2-1-602, TARAKARAMA NAGAR, YELLAMMABANDA, KUKATPALLY, MEDCHEL- MALKAJGIRI DIST, TELANGANA-500 072. PRGI: TGTEL/26/A4985. PHONE NO: +91 8686861338, +91 81215 50907 EMAIL : shivakumarlal@gmail.com

# ‘జాతీయ ప్రయోజనాలే మాకు ముఖ్యం’- రష్యా చమురు కొనుగోళ్లపై భారత్

**న్యూ ఢిల్లీ :** దేశంలోని 1.4 బిలియన్ల మంది ప్రజల ఇంధన అవసరాలను తీర్చడమే లక్ష్యంగా తమ ఇంధన సేకరణ సాగుతోందని విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ (ఎంఈఏ) స్పష్టం చేసింది. జాతీయ ప్రయోజనాలే తమకు మార్గనిర్దేశం చేస్తాయని చెప్పారు. రష్యా-ఉక్రెయిన్ సంక్షోభాన్ని కొన్ని దేశాలు చమురు లేదా ఇతర వస్తువులను కొనుగోలు చేయడం, చేయకపోవడంతో పరిష్కరించలేమని విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ వ్యాఖ్యానించిన నేపథ్యంలో ఎంఈఏ ఈ ప్రకటన చేసింది. ఉక్రెయిన్ పర్యటనలో ఉన్న విదేశాంగ మంత్రి జైశంకర్ చేసిన వ్యాఖ్యలపై దిల్లీలో జరిగిన మీడియా సమావేశంలో ఎంఈఏ అధికార ప్రతినిధి రణ్‌ధీర్ జైస్వాల్ వివరణ ఇచ్చారు.“ఇంధన దిగుమతుల విషయంలో మా విధానం ఏమిటో అందరికీ తెలిసిందే. మా జాతీయ ప్రయోజనాలు, 1.4 బిలియన్ల మంది ప్రజల ఇంధన అవసరాలను తీర్చాల్సిన బాధ్యతే మాకు మార్గదర్శకం. భవిష్యత్తులోనూ ఇదే మా విధానంగా కొనసాగుతుంది”కీవ్‌లో పర్యటించిన విదేశాంగ మంత్రి జైశంకర్ ఆ దేశ విదేశాంగ మంత్రి ఆండ్రీ సిబిహాతో భేటీ అయ్యారు. అంతేకాకుండా ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలోదిమిర్ జెలెన్స్కీని కూడా కలిసి ద్వైపాక్షిక



అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా రష్యా చమురు కొనుగోళ్లపై వస్తున్న ప్రశ్నలపై జైశంకర్ స్పందిస్తూ, కేవలం చమురు, అల్యూమినియం, మినరల్స్ లేదా ఎరువులను కొన్ని దేశాలు కొనడం లేదా కొనకపోవడం వల్ల ఈ యుద్ధం ముగిసిపోదని స్పష్టం చేశారు. ఈ సంఘర్షణ కేవలం దౌత్యం, చర్చల ద్వారానే పరిష్కారమవుతుందని, భారత్ ఎప్పుడూ దానినే ప్రోత్సహిస్తుందని ఆయన పునరుద్ఘాటించారు. ‘ఉక్రెయిన్ వైపు నుంచి వారికి కొన్ని అభిప్రాయాలు ఉన్నాయి, వాటిని మేం గౌరవిస్తాము. అలాగే మాకు మా సొంత విధానాలున్నాయి, ఇతరులు కూడా వాటిని గౌరవిస్తారని ఆశిస్తున్నాం’ అని ఆయన పేర్కొన్నారు. యుద్ధభూమిలో ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించదని, “ఇది యుద్ధ యుగం కాదు” అనే భారత్ వైఖరిని జైశంకర్ పునరుద్ఘాటించారని రణ్‌ధీర్ జైస్వాల్ తెలిపారు. యుద్ధానికి ముగింపు పలకాలని ప్రధాని నరేంద్ర మోదీ చేసిన వ్యాఖ్యలను ఈ సందర్భంగా గుర్తుచేశారు. శాంతి స్థాపన కోసం, యుద్ధాన్ని ముగించేందుకు భారత్ ఏ విధంగానైనా సహకరించడానికి సిద్ధంగా ఉందని ఎంఈఏ స్పష్టం చేసింది.నేపాల్‌లో సంభవించిన వరదల వల్ల వేయి మందికి పైగా ప్రాణాలు కోల్పోవడం పట్ల రణ్‌ధీర్ జైస్వాల్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. నేపాల్ ప్రజలకు భారత్ పూర్తి సంఘీభావాన్ని ప్రకటిస్తుందన్నారు. అలాగే, వాతావరణ మార్పులపై భారత్ అభిప్రాయాన్ని కూడా ఆయన నొక్కి చెప్పారు. వాతావరణ మార్పులనేవి అందరి ముందున్న ఉమ్మడి సవాల్ అని, ఉద్గారాలను తగ్గించడంలో అభివృద్ధి చెందిన దేశాలే అగ్రభాగంలో నిలబడి బాధ్యత వహించాలని పేర్కొన్నారు. నేపాల్‌లో ఇటీవల జరిగిన వరద ముంపునకు సంబంధించి భారత్, చైనా, అమెరికా వంటి దేశాల నుంచి వాతావరణ పరిహారం కోరినట్లు వస్తున్న వార్తల నేపథ్యంలో ఆయన ఈ కామెంట్స్ చేశారు.ఇక నేపాల్‌లో విపత్తు సంభవించిన వెంటనే భారత్ అత్యవసర మానవతా సహాయాన్ని అందించడం రెండు దేశాల మధ్య ఉన్న సత్సంబంధాలకు నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. విపత్తు వేళ ప్రధాని నరేంద్ర మోదీ స్వయంగా నేపాల్ ప్రధానితో మాట్లాడి, భారత్ అన్ని విధాల అండగా ఉంటుందని భరోసా ఇచ్చినట్లు గుర్తుచేశారు. మరోవైపు, భారత్, చైనా, అమెరికా దేశాల నుంచి తాము ఎలాంటి వాతావరణ పరిహారాన్ని కోరలేదని నేపాల్ విదేశాంగ మంత్రి శిశిర్ ఖనాల్ స్పష్టం చేశారు. కేవలం హిమాలయ ప్రాంతాలపై వాతావరణ మార్పులు చూపుతున్న ప్రభావంపై అంతర్జాతీయ సమాజం దృష్టి పెట్టాలని, ప్రపంచ దేశాలు ఈ విపత్తును వాతావరణ మార్పుల కోణంలో చూడాలని మాత్రమే కోరినట్లు ఆయన తెలిపారు.

# పాకిస్తాన్‌కు గూఢచర్యం.. 15 మందిపై చార్జిషీట్ దాఖలు చేసిన ఎన్ఐఏ

**న్యూ ఢిల్లీ :** పాకిస్తాన్‌కు గూఢచర్యం చేసిన కేసులో 15 మంది నిందితులపై ఎన్ఐఏ (నేషనల్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ) శనివారం చార్జిషీటు దాఖలు చేసింది. ఈ కేసులో ప్రవీణ్, రాజ్ వాల్మీకి, శివ వాల్మీకి, రితికా గ్యాంగ్‌వార్, సమీర్ ఏషూటర్, దుర్గేష్ నిషాద్, నౌషద్, గగన్ కుమార్, వివేక్, శివరాజ్, మీరా ఠాకూర్, షేన్ ఇరామ్ ఏ మహక్ అనే 15 మందిని నిందితులుగా పేర్కొంది. వీరిపై ఉత్తర ప్రదేశ్, లక్నోలోని స్పెషల్ కోర్టులో నేడు





చార్జిషీటు సమర్పించింది.అలాగే, ఐదుగురు జువైనల్ నిందితులకు సంబంధించిన నివేదికను గత మే 18న, జువైనల్ జస్టిస్ బోర్డుకు సమర్పించారు. ఈ ఐదుగురు మైనర్స్ కావడం వల్ల వీరికి విధించే శిక్షలు వంటి అంశాల్లో ఇంకా నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. ఘజియాబాద్ కమిషనరేట్ పరిధిలోని, కౌశంభి పోలీస్ స్టేషన్‌లో నిందితులపై గత మార్చి 14న ఎఫ్ఐఆర్ నమోదైంది. దీనిలో భాగంగా 21 మందిని అరెస్టు చేశారు. భారత దేశ సమగ్రతకు, సార్వభౌమాధికారానికి భంగం కలిగించేలా నిందితులు కుట్ర చేశారని ఎన్ఐఏ ఆరోపించింది. పాకిస్తాన్ కోసం గూఢచర్యం చేస్తూ నిందితులు దేశానికి చెందిన కీలక, సున్నితమైన సమచారాన్ని చేరవేశారని ఆరోపించింది.నిషేధిత ప్రదేశాలకు చెందిన జీపీఎస్ లొకేషన్స్‌కు కూడా వీరు శతృవులకు అందించారు. ఇలాంటి చట్టవిరుద్ధమైన కార్యకలాపాలకు భారతీయ సిమ్ కార్డులను వినియోగించారు. దేశ ఐక్యత, సమగ్రత, భద్రతకు భంగం కలిగించే పని చేశారు. మిగతా నిందితులపై కూడా విచారణ కొనసాగుతోంది. వారిపై నిపుణుల అభిప్రాయలు తీసుకున్న అనంతరం తదుపరి విచారణ జరిపి, పూర్తిస్థాయి చార్జిషీటు దాఖలు చేస్తారు. మరో ఘటనలో పాకిస్తాన్‌కు గూఢచర్యం చేస్తున్న ఏడుగురిని ఢిల్లీ పోలీసులు అరెస్టు చేశారు.

# సహరన్‌పూర్ కలెక్టరేట్లో మసీదు.. భారీ భద్రత నడుమ కూల్చివేత

**ఉత్తర ప్రదేశ్:** ఉత్తర ప్రదేశ్‌లోని సహరన్‌పూర్‌లో ఒక మసీదును అధికారులు కూల్చివేశారు. భారీ భద్రత నడుమ శనివారం ఈ కార్యక్రమాన్ని అధికారులు చేపట్టారు. సహరన్‌పూర్‌ని కలెక్టరేట్ కాంప్లెక్స్‌లో ఒక మసీదు చాలా కాల ంగా ఉంది. అయితే, ఆ మసీదు ఉన్న స్థలం ప్రభుత్వ భూమి. ఇక్కడ ఎలాంటి అనుమతులు లేకుండా ఈ మసీదు కొనసాగుతోంది. దీంతో ఈ మసీదును తొలగించాలని ప్రభుత్వం నిర్ణయించింది. అయితే, ఈ నిర్ణయాన్ని సవాలు చేస్తూ కొందరు ముస్లిం నేతలు కోర్టును ఆశ్రయించారు. దీనిపై విచారణ జరిపిన కోర్టు పిటిషనర్లకు వ్యతిరేకంగా తీర్పునిచ్చింది. ఎలాంటి అనుమతులు లేకుండా, అక్రమంగా ప్రభుత్వ స్థలంలో నిర్మించిన ఈ మసీదును కూల్చివేసేందుకు గత జూలైలో అనుమతించింది. దీంతో ఈ ఆదేశాల్ని సవాలు చేస్తూ ముస్లిం సంఘాలు జిల్లా న్యాయస్థానాన్ని ఆశ్రయించాయి. అక్కడ కూడా పిటిషనర్లకు ఎదురుదెబ్బ తగిలింది. కింది కోర్టు ఇచ్చిన ఆదేశాల్ని సమర్థించింది.



మసీదు కూల్చివేసేందుకు అనుమతించింది.ఈ మేరకు జిల్లా జడ్జి సతేంద్ర కుమార్ ఆదేశాలు జారీ చేశారు. దీంతో శుక్రవారం రాత్రి మసీదును అధికారులు సీజ్ చేశారు. శనివారం మసీదును కూల్చివేసే చర్యలు చేపట్టారు. కలెక్టర్ కాంప్లెక్స్‌లోకి చేరుకున్న బుల్డోజర్లు మసీదును కూల్చివేశాయి. ఈ సమయంలో జిల్లా కలెక్టరేట్ అధికారులు, ఇతర ఉన్నతాధికారులు అక్కడే ఉన్నారు. మరోవైపు ఎటువంటి ఆందోళనలు తలెత్తకుండా కలెక్టరేట్ ప్రాంతంతోపాటు నగరంలో పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.ఆరోపించారు. శాంతి భద్రతల సమస్య తలెత్తకుండా గట్టి, భద్రత నడుమ ఈ కార్యక్రమం సాగింది.

# స్కూల్ రికార్డుల ఆధారంగా వయసును నిర్ధారించలేం : పోక్సో కేసులో హైకోర్టు సంచలన తీర్పు


**ఛత్తీస్‌గఢ్ :** పోక్సో కేసులో బాధితురాలి వయసు విషయ ంలో ఛత్తీస్‌గఢ్ హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. పాఠశాల రికార్డుల ఆధారంగా బాధితురాలి వయసును నిర్ధారించలేమని స్పష్టం చేసింది. ఈ క్రమంలో నిందితుడికి ట్రయల్ కోర్టు విధించిన శిక్షను రద్దు చేసింది. అలాగే తక్షణమే అతడ్ని నిర్దోషిగా విడుదల చేయాలని ఆదేశించింది. ఛత్తీస్‌గఢ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రమేష్ సిన్హా, జస్టిస్ రవీంద్ర కుమార్ అగర్వాల్‌లతో కూడిన ధర్మాసనం ఈ మేరకు తీర్పునిచ్చింది.అసలేం జరిగిందంటే?ఓ వ్యక్తి మైనర్‌ను తనతో తీసుకువెళ్లి లైంగిక దాడి చేశాడని ప్రాసిక్యూషన్ ఆరోపించింది. ఈ క్రమంలో ట్రయల్ కోర్టు నిందితుడిని భారత శిక్షా స్మృతి (ఐపీసీ)లోని సెక్షన్లు 363, 366, పోక్సో చట్టంలోని సెక్షన్-6 కింద దోషిగా నిర్ధారించి, శిక్ష విధించింది. అప్పీలు విచారణ సందర్భంగా లైంగిక దాడి జరిగిన సమయంలో



బాధితురాలు వయసు 18 ఏళ్ల కంటే తక్కువా? కాదా? అనే విషయాన్ని హైకోర్టు మొదట పరిశీలించింది. ఈ క్రమంలో బాధితురాలి వయసును నిరూపించడానికి ప్రాసిక్యూషన్ పాఠశాల ప్రవేశ రికార్డులలో నమోదు చేసిన పుట్టిన తేది, ఎనిమిదో తరగతి మార్క్‌షీట్‌లో ఎంటర్ చేసిన డేట్‌పై ఆధారపడింది. అయితే క్రాస్-ఎగ్జామినేషన్ సమయంలో స్కూల్ సహాయ ఉపాధ్యాయుడు తాను ఆ నిర్దిష్ట పుట్టిన తేదీని బాధితురాలి మార్క్ షీట్‌లో నమోదు చేయలేదని చెప్పారు. పాఠశాల రికార్డుల్లో ఆ తేదీని ఏ పత్రం, రుజువు ఆధారంగా నమోదు చేశారో తనకు తెలియదని అంగీకరించారు. సుప్రీంకోర్టు తీర్పులను ఉదహరించిన హైకోర్టుబాధితురాలి తల్లిదండ్రులకు ఆమె అసలు పుట్టిన తేదీ తెలియదని కూడా కోర్టు గుర్తించింది. బాధితురాలి వయసు సుమారు 14 సంవత్సరాలు అని మాత్రమే విచారణ సమయంలో ఆమె తల్లిదండ్రులు కోర్టుకు చెప్పగలిగారు. పాఠశాల రికార్డుల్లో నమోదు చేసిన బాధితురాలి పుట్టిన తేదీని రుజువు చేయడానికి ప్రాసిక్యూషన్ జనన ధ్రువీకరణ పత్రం లేదా మరే ఇతర ప్రాథమిక, విశ్వసనీయ పత్రాన్ని కోర్టుకు సమర్పించడంలో విఫలమైంది. ఈ క్రమంలో ఛత్తీస్‌గఢ్ హైకోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. ఈ సందర్భంగా వివిధ సుప్రీంకోర్టు తీర్పులను ఉటంకించింది. ఒక పత్రాన్ని సాక్ష్యంగా స్వీకరించినంత మాత్రాన అందులో నమోదు చేసిన ప్రతిదీ వాస్తవమేనని అర్థం కాదని వ్యాఖ్యానించింది.

# జాతీయ ఉత్తమ టీచర్లతో ప్రధాని మోదీ ఆత్మీయ భేటీ


**న్యూ ఢిల్లీ :** ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. న్యూఢిల్లీలోని తన అధికారిక నివాసం జరిగిన ఈ ఆత్మీయ కలయికలో ప్రధానమంత్రి ఉపాధ్యాయులతో ఎంతో ఉల్లాసంగా ముచ్చటించారు. సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులు పోషిస్తున్న పాత్రను కొనియాడటంతో పాటు మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ సేవలను ఆయన స్మరించుకున్నారు.నవ్వులు పూయించిన ముచ్చట్లు ఈ సమావేశంలో ఉపాధ్యాయులు తమ విద్యాబోధనలోని వినూత్న పద్ధతులను ప్రధానితో పంచుకున్నారు. పిల్లలకు ఇంటర్వ్యూలు చేయడం నేర్పిస్తున్నానని ఒక ఉపాధ్యాయురాలు చెప్పగా.. “అలాగైతే మీ పిల్లలు ఇంట్లో తల్లిదండ్రులను కూడా వంట ఎందుకు చేశారంటూ ప్రశ్నిస్తున్నారా?” అని మోదీ చమత్కరించడంతో హాలులో నవ్వులు విరిశాయి. అలాగే విద్యార్థులకు పబ్లిక్ స్పీకింగ్ నేర్పించే మరో టీచర్‌తో.. “నేను మీ స్టూడెంట్‌ని అనుకుంటే, మంచి వక్తగా ఎదగడానికి నాకు ఎలాంటి చిట్కాలు ఇస్తారు?” అని ప్రధాని అడిగారు. ఇందుకు ఆ



టీచర్ కాస్త తడబడుతూనే.. నిరంతర సాధనతో పాటు మోదీ గారి వ్యక్తిత్వ ప్రభావాన్ని చూసి నేర్చుకోవచ్చని చెప్పడంతో వాతావరణం మరింత సందడిగా మారింది.గిరిజన బిడ్డలకు భరోసా -- ఆరోగ్యంపై చైతన్యంఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలల ద్వారా పాఠశాల ముఖం చూడని కుటుంబాల నుంచి వచ్చిన మొదటి తరం పిల్లలు నేడు ఎన్ఐటీ, ఐఐటీ స్థాయి కలలను సాకారం చేసుకుంటున్న తీరును ఒక ఉపాధ్యాయుడు వివరించారు. మరోవైపు బ్రెస్ట్ క్యాన్సర్‌పై మహిళల్లో చైతన్యం తెచ్చేందుకు చేపట్టిన పరిశోధనల గురించి ఓ మహిళా టీచర్ ప్రస్తావించగా.. తన నియోజకవర్గమైన కాశీలో భారీ స్థాయిలో క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంపులు నిర్వహించి గిన్నిస్ రికార్డు నెలకొల్పిన విషయాన్ని మోదీ గుర్తుచేశారు.సిలబస్ దాటి అతిపెద్ద సమస్య స్క్రీన్ టైమ్ అని మోదీ ఆందోళన వ్యక్తం చేశారు. పిల్లలు డిజిటల్ ప్రపంచం నుంచి బయటకు రావాలంటే వారిని మైదానాల్లో ఆడే ఆటల వైపు, సృజనాత్మక కార్యక్రమాల వైపు మళ్లించాలని ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. అలాగే యువతను పట్టిపీడిస్తున్న డ్రగ్స్ మహమ్మారిపై ఉపాధ్యాయులు నిరంతరం అప్రమత్తంగా ఉంటూ మార్పులను గమనించాలని సూచించారు. కేవలం సిలబస్, పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా విద్యార్థుల జీవితాల్లోకి ప్రవేశించి, వారిలో దాగిన ప్రతిభను వెలికితీయాలని, ముఖ్యంగా వారిలో ‘బాల్యం’ చనిపోకుండా కాపాడాల్సిన బాధ్యత గురువులపైనే ఉందని ప్రధాని మోదీ స్పష్టం చేశారు.

# ముంబైలో మరో భారీ వంతెన.. 90 నిమిషాల జర్నీ ఇక 10 నిమిషాల్లోనే..!

**ముంబై :** మహానగరంలో ట్రాఫిక్ కష్టాలను తగ్గించి, ప్రయాణ సమయాన్ని ఆదాచేసే మరో భారీ మౌలిక సదుపాయాల ప్రాజెక్టుకు బృహన్ ముంబై మున్సిపల్ కార్పొరేషన్ శ్రీకారం చుట్టింది. నగరంలోని వెర్సోవా , మఢ్ ఐలాండ్ ప్రాంతాలను కలుపుతూ మలాడ్ క్రీక్ పై రూ.2,395 కోట్ల అంచనా వ్యయంతో అత్యాధునిక కేబుల్ ఆధారిత వంతెన (కేబుల్-స్టేయ్డ్ బ్రిడ్జ్) నిర్మాణానికి



ప్రణాళికలు సిద్ధం చేసింది.ఈ వంతెన అందుబాటులోకి వస్తే ప్రస్తుతం 60 నుంచి 90 నిమిషాలు పట్టే ప్రయాణానికి ఇక కేవలం 10 నిమిషాలే పడుతుంది. ప్రస్తుతం వెర్సోవా, మఢ్ ఐలాండ్ మధ్య ప్రత్యక్ష రోడ్డు కనెక్టివిటీ లేదు. మలాడ్ క్రీక్ ఈ రెండు ప్రాంతాలను వేరు చేస్తోంది. దాంతో రోడ్డు మార్గంలో ప్రయాణించాలంటే సుమారు 18 నుంచి 20 కిలోమీటర్ల దూరం.. చుట్టూ తిరిగి వెళ్లాల్సి వస్తోంది. ట్రాఫిక్‌ను బట్టి ఈ ప్రయాణానికి గంట నుంచి గంటన్నర సమయం పడుతోంది. ఈ రెండు ప్రాంతాల మధ్య ప్రయాణికుల కోసం జెట్టీ సర్వీసు అందుబాటులో ఉన్నప్పటికీ, అది పూర్తిస్థాయి పరిష్కారం చూపడం లేదు.ఈ జెట్టీ సర్వీసు ఏడాదిలో కేవలం ఎనిమిది నెలలు మాత్రమే పనిచేస్తుంది. వర్షాకాలంలో భద్రతా కారణాల దృష్ట్యా దీనిని నిలిపివేస్తారు. పరిమిత వేళల్లో మాత్రమే నడిచే ఈ సర్వీసు రోజువారీ ప్రయాణికుల అవసరాలను తీర్చలేకపోతున్నది.

# కొత్త ప్రపంచ పటం .. ఐక్యరాజ్యసమితి తీర్మానానికి అనుకూలంగా ఇండియా ఓటు

**న్యూయార్క్:** కొత్త ప్రపంచ పటాన్ని రూపొందిస్తున్నారు. దీని కోసం ఐక్యరాజ్య సమితిలో తీర్మానాన్ని పాస్ చేశారు. ఆ తీర్మానానికి ఇండి యా అనుకూలంగా ఓటు వేసింది. వివిధ ఖండాలకు చెందిన భూభాగాన్ని మరింత కచ్చితత్వంగా చూపేందుకు కొత్త ప్రపంచ పటాన్ని రూపొందిస్తున్నారు. యూఎన్ జనరల్ అసెంబ్లీలో శుక్రవారం 193 సభ్య దేశాలు ఆ తీర్మానాన్ని ఆమోదించాయి. కరెక్ట్ ద మ్యాప్ అనే తీర్మానాన్ని యూఎన్‌లో ఆమోదించారు. భూగోళంలో ఉన్న ప్రాంతాలను సమంగా చూపించాలన్న ఉద్దేశంతో ఈ ప్రయత్నం చేపట్టారు. ముఖ్యంగా ఆఫ్రికాను దృష్టిలో పెట్టుకుని కొత్త వరల్డ్ మ్యాప్‌ను రూపొందించారు. టోగో దేశం ఈ తీర్మానాన్ని ప్రవేశపెట్టింది. అయితే ఆ తీర్మానానికి అనుకూలంగా 164 దేశాలు ఓటు వేశాయి. ఈస్టోనియా, జార్జియా, లిథువేనియా, మాల్డోవా, సెర్బియా, ఉక్రెయిన్ దేశాలు ఓటింగ్‌లో పాల్గొనలేదు. కేవలం ఒక్క అమెరికా






మాత్రమే ఆ తీర్మానాన్ని వ్యతిరేకించింది. 16వ శతాబ్దంలో రూపొందించిన మెర్కేటర్ ప్రొజెక్షన్ ద్వారానే ఇంకా ప్రపంచ వ్యాప్తంగా నావిగేషన్ ప్రక్రియ సాగుతోంది. విద్యా సంస్థలు, మీడియా, డిజిటల్, అఫీషియల్ వ్యవహారాల్లోనూ మెర్కేటర్ మ్యాప్‌ను ఫాలోఅయ్యేవారు. భూమధ్య రేఖకు దూరంగా ఉన్న ఉత్తర, దక్షిణ ప్రాంతాల్లో ఆ మ్యాప్‌లో తేడాలు ఉన్నట్లు ఆరోపణలు ఉన్నాయి. అయితే తాజా మ్యాప్‌తో ఆఫ్రికా, దక్షిణ అమెరికా,

# మల్లికార్జున ఖర్గే సభాస్థలి శుద్ధీకరణ వివాదంలో కీలక పరిణామం

**న్యూ ఢిల్లీ :**
ఉత్తరాఖండ్‌లోని హల్ద్వానీలో కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే పాల్గొన్న సభా వేదికను ‘శుద్ధీకరించిన’ ఘటనకు సంబంధించిన విషయంలో కీలక పరిణామం జరిగింది. ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ ఎస్‌టీ (గా) విభాగం మాజీ వైస్ ఛైర్మన్ టీఆర్ రామప్ప ఫిర్యాదు మేరకు ఉత్తరాఖండ్ బీజేపీ నేతలు, ఇతరులపై బెంగళూరులోని విధాన సౌధ పోలీసులు ఆగస్టు 31న ‘జీరో ఎఫ్ఐఆర్’ నమోదు చేశారు. రాజ్యసభలో విపక్ష నేతగా ఉన్న మల్లికార్జున ఖర్గే ఆగస్టు 8న నైనిటాల్ జిల్లా హల్ద్వానీలో ఉన్న రామ్‌లీలా మైదానంలో బహిరంగ సభలో ప్రసంగించారని టీఆర్ రామప్ప పోలీసులకు చేసిన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆ బహిరంగ సభ శాంతియుతమైన, చట్టబద్ధమైన ప్రజాస్వామ్య సమావేశమని తెలిపారు. ఖర్గే ఎస్‌సీ వర్గానికి చెందిన వ్యక్తి కావడం వల్ల, ఆయన సభ నిర్వహించిన ప్రదేశం అపవిత్రం అయిందని ఉద్దేశంతో శుద్ధీకరించారని ఫిర్యాదుదారు ఆరోపించారు. ఈ చర్య అవమానకరమైనదని,





అంటరానితనానికి సంబంధించిన చట్టాల ప్రకారం నేరమని స్పష్టం చేశారు.
పలు సెక్షన్ల కింద ఎఫ్ఐఆర్ నమోదుమల్లికార్జున ఖర్గే సభాస్థలి ‘శుద్ధీకరణ’పై విమర్శలు వచ్చిన తర్వాత దానిని సమర్థించినందుకు, సమర్థనీయమని వాదించినందుకు ఉత్తరాఖండ్ బీజేపీ అధ్యక్షుడు మహేంద్ర భట్ పేరును కూడా పోలీసులు ఎఫ్ఐఆర్‌లో చేర్చారు. ‘ప్రొటెక్షన్ ఆఫ్ సివిల్ రైట్స్ యాక్ట్- 1955’లోని సెక్షన్లు 7(1)(ఎ), 7(1)(సి), 7(1)(డి), ఎస్/ఎస్‌టీ అట్రాసిటీ చట్టం-1989లోని సెక్షన్ 3(1)(బి), వివిధ వర్గాల మధ్య శత్రుత్వాన్ని ప్రోత్సహించడాన్ని పరిగణనలోకి తీసుకునే ‘భారతీయ న్యాయ సంహిత- 2023’లోని సెక్షన్ 196(1)(ఎ) కింద పోలీసులు ఉత్తరాఖండ్ బీజేపీ నేతలు, ఇతరులపై కేసు నమోదు చేశారు. కాగా, తదుపరి విచారణ కోసం ఈ ఎఫ్ఐఆర్‌ను ఉత్తరాఖండ్‌లోని హల్ద్వానీలోని సంబంధిత అధికార పరిధి కలిగిన పోలీస్ స్టేషన్‌కు బదిలీ చేస్తామని విధాన సౌధ పోలీసులు తెలిపారు. ఈ కేసును బెంగళూరు పోలీసులు దర్యాప్తు చేయరని పేర్కొన్నారు. ఈ ఘటనకు సంబంధించి దేశవ్యాప్తంగా కనీసం ఎనిమిది చోట్ల ఇలాంటి ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయని వెల్లడించారు.అసలేం జరిగింది?గత నెల (ఆగస్టు) 8న హల్ద్వానీలోని రామ్‌లీలా మైదానంలో కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే బహిరంగ సభలో ప్రసంగించారు. అనంతరం ఆగస్టు 11న కొందరు వ్యక్తులు అక్కడి సభావేదికను శుద్ధిచేశారన్న ఆరోపణలు వచ్చాయి. దీంతో ఈ ఘటన కాస్త వివాదానికి దారితీసింది. ఈ విషయంపై ఆగస్టు 29న దిల్లీలో జరిగిన విలేకరుల సమావేశంలో రాహుల్? గాంధీ మండిపడ్డారు. ఖర్గే బహిరంగ సభ వేదికను శుద్ధి చేసి అంటరానితనాన్ని ప్రోత్సహించిన వ్యక్తులపై ఎస్‌సీ, ఎస్‌టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేసేలా ప్రధాని మోదీ ఆదేశాలు జారీ చేయాలని కోరారు. ర్యాలీ ప్రాంగణంలో శుద్ధీకరణ పేరుతో జరిగిన కార్యక్రమాన్ని అంటరానితనానికి మరో రూపంగా పేర్కొన్నారు. అయితే రాహుల్ వ్యాఖ్యలపై హల్ద్వానీకి చెందిన వాల్మీకి సామాజిక వర్గానికి చెందిన అమిత్ కుమార్ పోలీసులను ఆశ్రయించారు. సంస్థలు, వ్యక్తులపై కనీసం